


ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 243, పేజీలు - 09
ఆదివారం, డిసెంబర్ 10, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# కాంగ్రెస్ సర్కార్‌ను బీఆర్ఎస్ కూల్చుతుందా.?

## కేసీఆర్ మైండ్‌గేమ్ ఆడతారా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పదేళ్ల తర్వాత కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకరాం చేశారు. 11 మంది మంత్రులు బాధ్యతలు స్వీకరించబోతున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం బొటాబోటి మెజారిటీతోనే ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈసారి ప్రతిపక్షం కూడా బలంగా ఉండడోతోంది. అసెంబ్లీలో కాంగ్రెస్ 64సీపీఐ 1, బీఆర్ఎస్ 38, బీజేపీ 8, ఎంఐఎం 7 సీట్లు ఉన్నాయి. అయితే 5గురు మద్దతు ఉప సంహరించుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుంది. ఇలాంటి తరుణంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు కాంగ్రెస్ సర్కార్ ఎక్కువ రోజులు ఉండదని ప్రకటనలు చేస్తున్నారు.

### కేసీఆర్ మదిలో ఏముంది..

ప్రకటన విషయం అలా ఉంచితే గులాబీ బాస్, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనసులో ఏముంది అన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా కొనసాగనిస్తారా లేక మధ్యలోనే దించుతారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే గతంలో కాంగ్రెస్‌ను చీల్చిన చరిత్ర కేసీఆర్‌కు ఉంది. మరోవైపు దేశంలో అత్యంత ధనిక పార్టీ బీఆర్ఎస్. దీంతో డబ్బులు ఆశ చూపి కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చే అవకాశం ఉంటుందని అనుమానిస్తున్నారు.

### మైండ్‌గేమ్‌తో..

కేసీఆర్ మైండ్‌గేమ్‌తో సర్కార్‌ను కూలుస్తారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత పరిస్థితిలో బీఆర్ఎస్ నుంచే నలుగురు లేదా ఐదుగురు ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపుతారని అంటున్నారు. దీనిపై నానా రచ్చ చేసి, ప్రజలు మెజారిటీ ఇచ్చినా కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి తమ పార్టీ ఎమ్మెల్యేలను లాక్కున్నారని, తన అనుకూల మీడియాలో నానాయాగి చేస్తారని అంటున్నారు. తర్వాత కొంతకాలానికి, కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతోపాటు, మరో 15 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లోకి లాక్కుంటారని అంచనా వేస్తున్నారు. దీని ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడంతోపాటు, బీఆర్ఎస్, ఎంఐఎం మద్దతులో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.



### కాంగ్రెస్ అప్రమత్తంగా ఉండాలని..

ప్రజలు మెజారిటీ ఇచ్చిన మేరకే ప్రభుత్వం పాలన సాగించాలని, ఇతర పార్టీల నుంచి వచ్చేవారిని చేర్చుకోవడంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరాలనుకునే వారి పట్ల మరింత అప్రమత్తత అవసరం అంటున్నారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా కేసీఆర్ కాంగ్రెస్ పార్టీనే ప్రజల ముందు దోషిగా నిలిపి ప్రభుత్వాన్ని కూలదోస్తారని హెచ్చరిస్తున్నారు.

## సమస్యే లేదు వారందర్నీ పక్కన పెట్టేస్తా

### - టీడీపీ నేతలకు చంద్రబాబు వార్నింగ్

- చంద్రబాబు జిల్లాల పర్యటన కొనసాగుతోంది
- ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నేతలతో సమావేశం
- పార్టీకి సంబంధించిన అంశాలపై చర్చించారు



**ప్రకాశం (ప్రశ్న న్యూస్)** టీడీపీ నేతలకు అధినేత చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో ఆయన సమావేశం అయ్యారు. గెలిచే అవకాశం ఉన్న వారికే టికెట్లు ఇస్తామని నాయకుల పనితీరు బాగాలేకపోతే ఉపేక్షించేది లేదన్నారు. పనితీరు బాగాలేకుంటే ప్రత్యామ్నాయం చూపించి పక్కన పెడతామన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఓట్ల అవకతవకల విషయాన్ని ఇంఛార్జ్‌లు బాధ్యతగా తీసుకోవాలి అన్నారు. అన్నీ పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందనే అలసత్వం వద్దని నేతలకు సూచించారు. రాష్ట్ర ప్రజలకు తెలుగు దేశం పార్టీ అవసరం ఎంతో ఉందన్నారు.ప్రతి కార్యక్రమంలో తెలుగుదేశం - జనసేన నేతలు కలిసి వేదికను పంచుకోవాలని చంద్రబాబు సూచించారు. క్షేత్రస్థాయిలోనూ కలిసి పనిచేస్తూ జగన్‌ను ఇంటికి సాగనంపుదామని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై గ్రామస్థాయిలోనూ కలసి పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన నేతలతో కూడా చంద్రబాబుతో భేటీ అయ్యారు. తెలుగుదేశం - జనసేన నిర్వహించే కార్యక్రమాల్లో నేతలు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని చంద్రబాబు వారితో అన్నారు. అనంతరం గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండో గేటు కొట్టుకుపోయిన అంశాన్ని టీడీపీ నేతలు చంద్రబాబు దృష్టికి

6లో ▶

## మేము ఎల్లప్పుడూ ప్రజల పక్షమే

### - రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారని ప్రభుత్వానికి హరీష్ రావు ప్రశ్న



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తాము అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా ఎప్పటికీ ప్రజల పక్షానే నిలబడతామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద శనివారం ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన నేతలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం రైతు బంధు ఎప్పుడు ఇస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9న రైతు బంధు కింద రూ.15 వేలు ఇస్తామని చెప్పారని, అది ఎప్పుడిస్తారో

6లో ▶

## హాస్పిటల్‌లో మాజీ సీఎం కేసీఆర్

### - వాకర్ సాయంతో అడుగులు

6లో ▶



## తెలంగాణ అసెంబ్లీలో నూతన ఎమ్మెల్యేల ప్రమాణం

- తొలుత సీఎం, తర్వాత మంత్రుల ప్రమాణ స్వీకారం
- 14కు శాసనసభ వాయిదా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్, ఎంఐఎంకు చెందిన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణం చేయించారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి, తర్వాత భట్టి విక్రమార్క, ఆ తర్వాత మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమావేశాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తొలుత గన్ పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం వీరు అసెంబ్లీకి చేరుకున్నారు. అంతకు ముందు బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా మాజీ సీఎం కేసీఆర్ ను ఎన్నుకున్నారు. అనారోగ్యం కారణంగా మాజీ సీఎం కేసీఆర్ సభకు హాజరు కాలేదు. ఆయనకు సర్జరీ దృష్ట్యా ప్రమాణ స్వీకారానికి కేటీఆర్ సైతం రాలేదు. ప్రమాణ స్వీకారానికి తనకు మరో రోజు సమయం ఇవ్వాలని ఆయన శాసన సభ సెక్రటరీని కోరారు. ఈ రోజు హాజరు కాని కొందరు ఎమ్మెల్యేలతో కలిపి ప్రమాణ స్వీకారానికి మరో తేదీని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కాగా, మొత్తం 109 మంది ఎమ్మెల్యేలు తొలి రోజు శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. తొలిసారి 51 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అడుగుపెట్టారు.

6లో ▶

# పశుసంవర్ధక శాఖలో ఫైల్స్ చోరీ



## - ఫైల్స్ మాయం కేసులో తలసాని ఓఎస్డీ కళ్యాణ్

- కీలక ఫైల్స్ చించివేసిన వైనం, పలు దస్తావేజులు మాయం
- ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలను ధిక్కరించిన ఓఎస్డీ కల్యాణ్ పై సెంట్రల్ జోన్ డిసిసికి ఫిర్యాదు
- అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు - నగరంలో టాప్ టాపిక్ గా మారినా కల్యాణ్ లీలలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రుల వద్ద ఓఎస్డీలు పనిచేసిన వారు గత ప్రభుత్వంలో ఫైల్స్ అన్నింటి కూడా మాయం చేసేందుకు ప్రయత్నాలు చేయడం వెలుగులోకి వచ్చింది.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వద్ద ఓఎస్డీ గా పనిచేసిన కళ్యాణ్,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు రోజులు తన కార్యాలయంలో పనిచేస్తూ కొన్ని ఫైల్స్ ను తరలించారని, మరికొన్ని ఫైల్స్ ను చించి వేసి సంచుల్లో మూటగట్టారని, బీరువాలో ఉన్న ఫైల్స్ ను ఎలుకలు తిన్నాయని ఒక సాకు చెప్పి మాయం చేసేందుకు ప్రయత్నించారని పోలీసులు గుర్తించారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏ ఫైల్ కూడా బయటకు వెళ్లదు అని సాక్షాత్తు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమార్ ఆదేశాలు జారీ చేశారు. వాటిని బేఖాతరు చేసి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డిగా పనిచేసిన కళ్యాణ్ దస్తావేజులను మాయం చేసేందుకు ప్రయత్నాలు చేస్తుండగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో అతనిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. మరోవైపు కార్యాలయంలో పేపర్సు,సాఫ్ట్ హార్డ్ కాపీసు చిందరవందరగా పడి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.డిపార్ట్మెంట్ కు సంబంధించి కొందరు సిబ్బంది కళ్యాణ్ కు సహకరించారని వారి సహకారంతోనే ఈ ఫైల్స్ మాయం చేసేందుకు ప్రయత్నం చేశారని సమాచారం.ఫైళ్ళ అదృశ్యంపై సమగ్ర విచారణ చేపడుతున్న డిసిపి, నిన్ననే ఫైల్స్ మాయం చేసినట్టు సెంట్రల్ జోన్ డిసిపి వెల్లడి. కిటికీ గ్రిల్స్ తొలగించి ఫైల్స్ ఎత్తుకెళ్లిన ఓఎస్డి కళ్యాణ్, ఆపరేటర్ మోహన్,ఎలిజా, వెంకటేష్,ప్రశాంత్ డైరెక్టర్ ను ప్రశ్నిస్తున్నట్లు సెంట్రల్ జోన్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారింది కొత్త ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా మాజీ మంత్రుల వద్ద పనిచేసిన ఓఎస్డీలు అక్రమార్గంలో వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే కళ్యాణ్ కొన్ని ఫైల్స్ మాయం చేశారని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. కళ్యాణ్ కు సహకరించిన మరికొందరు కూడా పాత్ర ఉందని సమాచారం.కాగాపూర్తిస్థాయిలో విచారిస్తే కానీ అసలు విషయం వెలుగు చూసే అవకాశం ఉందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఆ దస్తావేజుల్లో ఏముంది.?ఎవరికి లాభం చేకూరింది.? ఎందుకు చించి వేయాల్సి వచ్చింది.? ఎందుకు ఆఫ్ ఫైల్స్ దొంగిలించాల్సి వచ్చింది.? మూట కట్టుకొని ఎందుకు బయటికి తీసుకువెళ్లే ప్రయత్నం చేశారన్నది ప్రజలకు తెలియాల్సి ఉంది. పోలీసు విచారణతో ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం లభిస్తుందా.? లేక కటకటాలకు వెళ్లే పరిస్థితి తలెత్తుతుందా అన్నది కాలమే సమాధానం చెప్పనుంది. అందరూ వేచి చూడాల్సిందే.

### వార్తలను ఖండించిన తలసాని మాజీ ఓఎస్డీ కళ్యాణ్

పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఫైల్స్ మాయమైనట్లు వస్తున్న వార్తలను సనత్‌నగర్ ఎమ్మెల్యే , మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్ ఖండించారు. శనివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త సచివాలయం అందుబాటులోకి వచ్చిన తర్వాత కార్యాలయాన్ని మార్చమని కళ్యాణ్ తెలిపారు . ప్రభుత్వ మార్పిడి ఫర్నిచర్, ఇతర సామగ్రిని సెక్యూరిటీకి అప్పగించే ప్రక్రియలో భాగంగానే మాసాబ్ ట్యాంక్ కార్యాలయానికి తన సిబ్బందితో వెళ్లినట్లు స్పష్టం చేశారు. శాఖాపరమైన ఫైళ్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ కార్యాలయంలలోనే ఉంటాయని తెలిపారు. ఫైళ్లు మాయమైనట్లు వస్తున్న ఆరోపణలు, వార్తలు పూర్తిగా నిరాధారం, అవాస్తవమని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనని కళ్యాణ్ చెప్పారు.



# జోనల్ క్రికెట్‌ను పునరుద్ధరించాం

### 12 ఏళ్ల తర్వాత ఈ టోర్నీని తిరిగి ప్రారంభించాం

- త్వరలో జూనియర్ స్థాయిలోనూ నిర్వహిస్తాం
- ఏడాదిలో కనీసం 6 వేల మ్యాచ్‌లు ఆడించాలనేది లక్ష్యం
- రూరల్ క్రికెట్‌పై ఫోకస్.. గ్రామీణ క్రికెటర్లకు పెద్దపీట
- హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు

**హైదరాబాద్** పుష్కరకాలంగా నిలిచిపోయిన జోనల్ క్రికెట్‌ను పునరుద్ధరించడానికి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం చర్యలు తీసుకుందని హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు వెల్లడించారు. శనివారం ఉదయం సికింద్రాబాద్‌లోని జింఖానా స్టేడియంలో పురుషుల సీనియర్ జోనల్ టోర్నమెంట్‌లోని సెక్రటరీ ఎలెవన్ వర్సెస్ సికింద్రాబాద్ ఎలెవన్ తొలి మ్యాచ్‌ను జగన్‌మోహన్‌రావు టాస్ వేసి ప్రారంభించారు. టాస్‌కు ముందు జగన్‌మోహన్ రావు ఇరు జట్ల ఆటగాళ్లతో కరచాలనం చేసి, ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ క్రికెటర్లను ఖాళీగా ఉంచకుండా ఏడాది పొడువునా ఏదొక టోర్నమెంట్‌లో ఆడించాలనేది తమ అభిమతమన్నారు. త్వరలో జూనియర్ లెవల్‌లో కూడా జోనల్ స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తామని చెప్పారు. ఏడాదికి సుమారు ఆరు వేల మ్యాచ్‌లు నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నామని, ఇందు కోసం కొత్త మైదానాలను కూడా సిద్ధం చేస్తామని చెప్పారు.

#### గ్రామీణ క్రికెటర్లకు అగ్రతాంబులం

హెచ్‌సీఏ అంటే కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదు, విశ్వనగరంతో పాటు 33 జిల్లాల్లోనూ క్రికెట్‌ను సమంతరంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని జగన్‌మోహన్‌రావు చెప్పారు. ఇకపై జిల్లాల్లోనూ క్రికెట్ టోర్నమెంట్లు, శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్నంత కాలం హెచ్‌సీఏ జట్లలో గ్రామీణ క్రికెటర్లకు అగ్రతాంబులం ఇస్తా, అన్ని జట్లలో 50 శాతానికి పైగా రూరల్ క్రికెటర్లకు అవకాశం దక్కేలా చర్యలు తీసుకుంటున్నానని చెప్పారు.

#### పూర్వ వైభవం తీసుకొస్తాం..

హెచ్‌సీఏ కొత్త కార్యవర్గంలో అనుభవజ్ఞులు ఉన్నారని, అలాగే మాజీ క్రికెటర్ల సలహాలు, సూచనలతో సమిష్టిగా పనిచేసి, దేశంలోనే నెంబర్ వన్ అసోసియేషన్‌గా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఎం ఎల్ జైసింహ, మహ్మద్ అజరుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి దిగ్గజ క్రికెటర్లు జింఖానాలో ఆడి, ప్రపంచ మేటి క్రికెటర్లుగా ఎదిగిన చరిత్ర మనకుందని, ఆ పునర్వైభావాన్ని తిరిగి తీసుకొస్తామన్నారు. అనంతరం హైదరాబాద్ క్రికెట్ అకాడమీ ఆఫ్ ఎక్స్‌లెన్స్ సిబ్బందితో కలిసి జింఖానాలో ప్రాక్టీసు నెట్స్ ఏరియా, జిమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రాక్టీసు చేస్తున్న యువ క్రికెటర్లతో జగన్ ముచ్చటించి, సదుపాయాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ సీఈఓ సునీల్, హైదరాబాద్ క్రికెట్ అకాడమీ ఆఫ్ ఎక్స్‌లెన్స్ డైరెక్టర్ విజయ మోహన్, కోచింగ్ సిబ్బంది వివేక్ జై సింహ, బిజు, అభిజీత్, క్యూరేటర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అందోళన

**విశాఖపట్నం** విశాఖ నగరంలోని విఐపి రోడ్డు టైకూన్ కూడలి వద్ద ట్రాఫిక్ పేరుతో రోడ్డు మూసి వేయడాన్ని వ్యతిరేకిస్తూ జనసేన కార్యకర్తలు చేపట్టిన ఆందోళనలు అరెస్టులకు దారితీసాయి. విశాఖకు చెందిన ఒక ఎంపీకి మేలు చేసేందుకు విఐపి రోడ్డులోని ఒక కూడలిని మూసివేయడం అన్యాయమంటూ జనసేన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. విఐపి రోడ్డులో మూసివేసిన కూడలిని ప్రజల అవసరాల నిమిత్తం వెంటనే పున ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ జనసేన కార్యకర్తలు వీఐపీ రోడ్డులో ఆందోళన చేపట్టారు. అయితే ఆందోళనలకు ముందస్తు అనుమతి లేదంటూ పోలీసులు వారిని వారించే ప్రయత్నం చేసారు. జనసేన కార్య కర్తలు మూసివేసిన రహదారిని తెరిచేందుకు వెళుతుండగా పోలీసులు వారిని అడ్డగించడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట వాగ్వివాదం జరిగింది. జనసేన కార్యకర్తలు ఎంతైనా రహదారి వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ప్రజల అవసరాలు తీర్చాల్సిన వైకాపా ప్రభుత్వం ప్రజలను ఇబ్బంది పెడుతూ... ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే వారిని అరెస్టు చేయడం దారుణమని వాపోయారు. విఐపి రోడ్ లోని మూసివేసిన రహదారిని తెరిచే వరకు జనసేన ఆందోళనలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

# బాక్సర్ జరీన్‌కు ఆర్థిక సాయం

**హైదరాబాద్ :** రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన తెలంగాణ ముద్దుబిడ్డ బాక్సర్ నిఖత్ జరీన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.2 కోట్ల ఆర్థిక సహాయం ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరుణంలో 6 గ్యారెంటీలలో భాగంగా.. నేడు 2 పథకాలను అసెంబ్లీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. చేయూత, మహాలక్ష్మీ పథకాలను లాంఛ్ చేశారు. ఈ సందర్భంలో బాక్సర్ జరీన్‌కు ఈ ఆర్థిక సహాయం అందజేశారు.కాగా, ఈ ఏడాది మార్చిలో న్యూఢిల్లీలో జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ 50 కిలోల విభాగంలో జరీన్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఆమెకు ఇది రెండో బంగారు పతకం కావడం గమనార్హం.కాగా, గతేడాది టర్కీలో జరిగిన ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన నిఖత్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.2 కోట్ల నగదు బహుమతితోపాటు, హైదరాబాద్‌లో నివాస స్థలం కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది.నిజామాబాద్ జిల్లాకు చెందిన నిఖత్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన ఐదవ భారతీయ మహిళా బాక్సర్‌గా నిలిచింది.

# సునీత ఒకేషనల్ కాలేజీలో ఫేర్వెల్ డే వేడుకలు

**నంద్యాల** ఒకేషనల్ కోర్సుల్లో విద్యాభ్యాసాన్ని కష్టపడి చదివి పూర్తి చేసుకుంటే తొందరగా ఉద్యోగం వచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులకు జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ సూచించారు. నంద్యాల పట్టణంలోని డేనియల్ పురం సి ఆర్ సి చర్చి లోని ఫంక్షన్ హాల్ యందు సునీత ఒకేషనల్ కళాశాల మదర్ తెరిసా కాలేజీ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు అంగరంగ వైభవంగా విద్యార్థిని విద్యార్థులు నృత్యాలతో ఆటపాటలతో ఫ్రెస్సర్స్ డే అండ్ ఫేర్వెల్ డే వేడుకలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న గిరిజన సంఘం నేతలు రాజు నాయక్‌రవి నాయక్ అలాగే బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ యువజన సంఘం అధ్యక్షులు రామచంద్రుడు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ 2020లో కాలేజీ స్థాపించి ఎంతో మంది విద్యార్థులకు తీర్చిదిద్దుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తూ ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు సాధించారన్నారు. అంతేకాకుండా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఎంతో క్రమశిక్షణగా నైపుణ్యాలను నేర్పిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. అనేక రకాల ఉద్యోగాలలో ఒకేషనల్ విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని అందరూ జాగ్రత్తగా చదివి మంచి మార్పులతో మంచి ఫలితాలు సాధించి కాలేజీ యజమాన్యానికి కాలేజీకి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ఉద్యోగాలు సాధించాలని యువతకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులు విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

# శబరిమలైను తలపిస్తున్న కాణిపాకం ఆలయం

**శ్రీకాళహస్తి** చిత్తూరు జిల్లాలో స్వయంభుగా వెలసిన కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం అయ్యప్ప స్వామి భక్తులతో కిటకిటలాడుతుంది. శ్రీ స్వామివారి దేవస్థానం నందు కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల భక్తుల రద్దీతో అతి శీఘ్ర దర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్ నిండిపోయి వెలుపలకు వచ్చాయి. క్యూలైన్లోని శబరిమలై అయ్యప్ప స్వామి భక్తులు ముందుగా కాణిపాకం గణపతిని దర్శించుకోవడానికి వస్తున్నడంతో దింతో ఆలయ పరిసరప్రాంతం కిక్కిరిపోయింది. అయ్యప్ప స్వాములు రద్దీ ఎక్కువవడంతో ఆలయ అధికారులు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాట్లు చేసి దర్శనభాగ్యం కల్పించారు.

# గుట్టలో రెండు పథకాలను ప్రారంభించిన కలెక్టర్

**భువనగిరి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండు గ్యారెంటీ పథకాలను నేడు ప్రారంభోత్సవం చేయడం జరిగింది యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరోగ్య శ్రీ,మహాలక్ష్మి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబా చేతుల మీదుగా ప్రారంభించారు.. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కార్యక్రమాన్ని ప్రారంభించారు జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు వాల్ పోస్టర్స్ విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అయిన తర్వాత మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు ప్రయాణం చేసేందుకు కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో రవాణా శాఖ ఆర్టీసీ శాఖ ఆధ్వర్యంలో ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు

# కాంగ్రెస్ ప్లెక్సీ ధ్వంసం

- కాంగ్రెస్ నేతల అందోళన



**సిరిసిల్ల** సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ ప్లేక్సీలను గుర్తు తెలియను వ్యక్తులు ధ్వంసం చేయడం కలకలం రేపింది. శనివారం 9 సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో ప్రధాన కూడల్లల్లో సోనియాగాంధీ ఫ్లెక్సీల ను ఏర్పాటు చేశారు. వాటిల్లో కొన్నిటిని ఎవరో ధ్వంసం చేసారు. దాంతో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మండిపడుతున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ఫ్లెక్సీలు ధ్వంసం చేయడం సిగ్గుచేటు అని అన్నారు.ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నిరుద్యోగులకు మోసం చేస్తున్న సీఎం జగన్

**విశాఖపట్నం** నిరుద్యోగులను మోసం చేస్తున్న జగన్ అని టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు అన్నారు.రాష్ట్రంలో నిరుద్యో గులను జగన్ మోసం చేస్తున్నారని అన్నారు.ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి జగన్ మాట తప్పారని, ఎన్నికలకు 3 నెలల ముందు గ్రూప్ 2 నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని, విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు.ఎన్నికలకు 6 నెలల ముందు నోటిఫికేషన్లు , శంకుస్థాపన చేస్తే ప్రజలను మోసం చేయడమే అని మీరే చెప్పారు కదా? అలాంటిది మీరు ఎలాగా శంకుస్థాపనలు ప్రారంభోత్సవా లు నోటిఫికేషన్లు ఇస్తున్నారని అన్నా రు.నోటిఫికేషన్ లో చాలా లోపాలు ఉన్నాయని, హడావిడిగా నోటిఫికేషన్ ఇచ్చారని, ఇందులో పూర్తి వివరాలు లేవని చెప్పారు.

# గర్భస్థ శిశువు మృతి..బంధువుల అందోళన

**రాజన్న సిరిసిల్ల** ప్రసూతి కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే డాక్టర్ల నిర్లక్ష్యంతో మహిళ గర్భంలోని శిశువు మరణించిందని మహిళ కుటుంబికులు అందోళనకు దిగారు. బోయినపల్లి మండలం జగ్గారావుపెల్లి కి చెందిన తిప్పరవేని చందు- అమూల్యలకు మూడు సంవత్సరాల క్రితం వివాహం జరగ్గా, తొలి కాన్పు సమయం కావడంతో వేములవాడ ఏరియా హాస్పిటల్ మూడు రోజుల క్రితం అడ్మిట్ చేసారు. ఆపరేషన్ చేయాలని అమూల్య బంధువులు ఎంత వేడుకున్నా డాక్టర్లు మాత్రం పట్టించుకోకుండా ఆపరేషన్ చేయాలంటే అనస్తీషియా అందుబాటులో లేదని, ఆపరేషన్ చేసే డాక్టర్ లేదని పొంతనలేని సమాధానాలు చెప్పారు. అప్పటికే తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న అమూల్య గర్భంలోని శిశువు మరణించాడు. వెంటనే తేరుకున్న డాక్టర్లు ఆదరాబాదరగా ఆమెకు ఆపరేషన్ చేసి మృతి చెందిన శిశువును బయటకు తీసారు. దాంతో ఆగ్రహం తో కుటుంబ సభ్యులు ఏరియా హాస్పిటల్ ముందు ధర్నా దిగారు. డాక్టర్ల నిర్లక్ష్యంతోనే పసి పాప మృతి చెందినదని, బాధ్యులైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆంజనేయ జ్యూయలర్స్‌లో ఐటీ అధికారుల తనిఖీలు

**విజయవాడ** విజయవాడ నగరంలోని ప్రముఖ ఆంజనేయ జ్యూయలర్స్ లో ఐటీ అధికారులు తనిఖీలు చేసారు. శనివారం ఉదయం మూడు బృందాలు గంటలకొద్ది తనిఖీలు నిర్వహించాయి. సాఫ్ట్ కాపీలు, హార్డ్ కాపీలుతనిఖీలు చేపిన అధికారులు, పలు డాక్యుమెంట్స్ స్వాధినం చేసుకున్నారు. కేంద్ర బలగాల భద్రత నడుమ సోదాలు చేసారు. బంగారం అక్రమ రవాణా, పన్ను ఎగవేతకు పాల్పడ్డారన్న ఆరోపణలతో సోదాలునిర్వహించినట్లు సమాచారం.

# ఈ భవనం ఒకప్పుడు బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం

- ఇప్పుడు పిచ్చి మొక్కల నిలయం

**బద్వేలు** పిచ్చి మొక్కలు మురికి కాలువల మధ్య ఉన్న ఈ భవనం ఒకప్పుడు బద్వేలు ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయం. ఇది అక్షర సత్యం ఈ భవనంలోనే డిపో మేనేజర్ తోపాటు సిబ్బంది విధులునిర్వహించేవారు. ఆ తర్వాత డిపో గ్యారేజీ ఏర్పడడం బస్టాండ్ విస్తరించడం గ్యారేజీ ముందు భాగంలోనే రహదారి పక్కన పక్క భవనాలు ఏర్పడడంతో డిపో మేనేజర్ కార్యాలయం ఆ భవనాల్లోకితరలిపోయింది.

ఇప్పటికి కూడా డిపో మేనేజర్ కార్యాలయం పక్కా భవనాల్లోనే కొనసాగుతుంది. పక్కా భవనాల్లోకి డిపో మేనేజర్ కార్యాలయం తరలిపోయిన తర్వాత పాత భవనాన్ని అధికారులుమర్చిపోయారు. పాత భవనాన్ని గతంలో ఒక ప్రవేట్ పాఠశాలకు అద్దెకిచ్చారు. ఆ ప్రైవేట్ పాఠశాల కూడా ఒకటి రెండు సంవత్సరాలు మాత్రమే ఇక్కడ కొనసాగింది. ప్రవేట్ పాఠశాల కాళీ చేసిన తర్వాత ఆభవనం గురించి ఎవరు కూడా పట్టించుకోలేదు. ఇప్పుడు కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు దట్టంగా మొలిచాయి. భవనం పక్కనే మురికి కాలువ ప్రవహిస్తుంది కార్యాలయం చుట్టుపక్కల నివాసగృహాలు ఉండడంతో మురికి కాలువల వల్ల నివాస గృహాల వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గురించి సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోయింది.వర్షాకాలంలో అయితే ఇక్కడ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. సంబంధిత అధికారులు ఈ భవనం విషయంలో స్పందించి చర్యలు తీసుకుంటే స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. అంతేకాకఎంతోకాలంగా ఈ భవనం నిరుపయోగంగా ఉండడంతో శిథిలావస్థకు చేరుకుంటుంది. మరి ఈ భవనం విషయం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనేది వేచి చూడాలి.

# సింహాచలం రైల్వే స్టేషన్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

- రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి 20 కోట్లు మంజూరు

**విశాఖ.** సింహాచలం రైల్వే స్టేషన్ ను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం సందర్శించారు. ఈ నేపథ్యంలో సింహాచలం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధికి 20 కోట్లు మంజూరు చేసారు. మంత్రి వెంట రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు, ఎమ్మెల్యే గణబాబు రైల్వే స్టేషన్ సందర్శించారు. సింహాచలం రైల్వే స్టేషన్ ను పునరాభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తులో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు విస్తరణ, వాహన పార్కింగ్, కమర్షియల్ కాంప్లెక్స్, నూతన ప్లాట్ ఫారం కొరకు 20 కోట్ల రూపాయలు మంజూరు చేసామని మంత్రి అన్నారు.

# ఎస్‌బిఐలో ఇంటి దొంగలు

**శ్రీకాకుళం :** గార ఎస్బీఐ బ్రాంచ్‌లో బంగారం మాయం శ్రీకాకుళం జిల్లాలో సంచలనంగా మారింది. వారం రోజులపాటు శ్రమించిన పోలీసులు ఈ కేసును ఛేదించారు. నిందితులను అరెస్టు చేయడమే కాకుండా బంగారాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. గత నెల 30న రీజనల్ మేనేజర్ టీఆర్ఎం రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు రిజిస్టర్ చేశారు పోలీసులు. 86 బ్యాగుల్లో ఉంచిన 7,146 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారించి ఏడుగుర్ని నిందితులుగా గుర్తించారు. వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. డీఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు టీంలు ఈకేసులో పని చేశాయి. బ్యాంకు డిప్యూటీ మేనేజర్ పని చేసిన ఉరిటి స్వప్నప్రియ ఇదంతా చేసినట్టు తేల్చారు. తన అన్న కిరణ్‌బాబుతో కలిసి వ్యాపారాలు చేసిన నష్టపోయారు. వాటిని రికవరీ చేసుకునేందుకు క్యాష్ ఆఫీసర్ సురేష్‌తో కలిసి దొంగతనానికి ప్లాన్ చేశారు. బంగారం భద్రపరిచే రూమ్‌లో కస్టోడియన్ సురేష్‌తో కలిసి కనిపించాల్సిన స్వప్నప్రియ ఒక్కరే ఉండడంతో అనుమాన పడ్డామన్నారు అధికారులు. బ్యాగులను చెక్ చేస్తే కొన్ని పోయినట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అన్నకు ఉన్న రాజకీయ పలుకుబడితో తప్పించుకోవచ్చని అనుకున్నారు. మొదట లోహితాక్షి లోన్స్ కన్సల్టెన్సీ సర్వీస్ యజమాని పొన్నాడ తిరుమలరావుకు 2022 సెప్టెంబరులో 100 గ్రాముల బంగారం ఇచ్చారు. దాన్ని ఆయన శ్రీకాకుళంలో ఉన్న ఫెడరల్ బ్యాంకులో తనఖా పెట్టి రూ.4 లక్షల రుణం తీసుకొని స్వప్నప్రియకు ఇచ్చారు.దీనికి తిరుమలరావుకు రూ.3వేలు కమీషన్ ముట్టింది. ఆ తర్వాత విడుతల వారీగా తిరుమలరావుకు బంగారు ఆభరణాలు ఇవ్వడం అప్పులు తీసుకురావడం అలవాటుగా మారిపోయింది. ఫెడరల్ బ్యాంకుతోపాటు శ్రీకాకుళం, ఆమదాలవలస, అరసవల్లిలో ఉన్న సీఎస్బీ బ్యాంకుల్లోను లోన్లు తీసుకున్నారు. ఇందులో ఈ ముగ్గురితోపాటు మోహన్‌చంద్, సీఎస్బీ బ్యాంకు ఉద్యోగులు గణపతిరావు, తారకేశ్వరరావు, మార్పు వెంకటరమేష్ హస్తం ఉంది. లోన్ ద్వారా వచ్చిన సొమ్మును స్వప్నప్రియ, ఆమె సోదరుడు కిరణ్, రాజారావు ఖాతాల్లో వేసుకునే వాళ్లు. వీటన్నింటికీ తిరుమలరావుకు కమీషన్ ఇచ్చేవారు. ఇలా సుమారు రూ.1.50కోట్లు స్వప్నప్రియ, ఆమె సోదరుడు, రాజారావు, తిరుమలరావు కొట్టేశారు. విషయం బయటకు రావడంతో స్వప్న ప్రియ ఆత్మహత్య చేసుకున్నారు. మిగిలిన నిందితులు తిరుమలరావు, కిరణ్‌బాబు, రాజారావు, గణపతిరావు, తారకేశ్వరరావు, మార్పు వెంకటరమేష్, మోహన్‌చంద్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పోయిన బంగారాన్ని రికవరీ చేశారు. క్యాష్ ఆఫీసర్ ముంజు సురేష్ మాత్రమేనని త్వరలో పట్టుకుంటామన్నారు పోలీసులు. ఎస్బీఐలో తాకట్టు పెట్టిన బంగారాన్ని ఎప్పటికప్పుడు నిందితులు ప్రైవేటు బ్యాంకులకు తరలించేవారు. ఇందుకోసం ఫెడరల్ బ్యాంకు, సీఎస్బీల్లో బినామీ పేర్లతో ఖాతాలు తెరిచారు. ఇందులో తిరుమలరావు మామ మోహన్‌చంద్ పేరు మీదే ఐదు ఖాతాలు ఉన్నాయి. గార బ్యాంకులో తనఖాకు వచ్చిన బంగారాన్ని ప్రైవేటు బ్యాంకుకు తరలించిన తర్వాత తమ బంగారం కావాలంటూ విడిపించుకోడానికి ఎవరైనా వస్తే దాన్ని ప్రైవేటు బ్యాంకులో తాకట్టు నుంచి విడిచిపించాల్సి ఉంది. అందుకని ఎస్బీఐకి వచ్చిన ఖాతాదారులకు వారం దాటాక వస్తే నగలిస్తామని పంపించేవాళ్లు.ఈలోగా ఎస్బీఐకి వచ్చిన కొత్త తాకట్టు బంగారాన్నిప్రైవేటు బ్యాంకుకు పంపించి పాత బంగారాన్నితీసుకొచ్చేవారు. ఆ విధంగా కొందరికి బంగారం దక్కింది. అయితే ఇటీవల బ్యాంకుకు కొత్తగా తాకట్టు పెట్టడానికి పద్దులేవీ రాకపోగా, పాతవాటిని విడిపించుకోవాలని కస్టమర్లు రావడంతో ఒకేసారి అంత మొత్తంలో వెనక్కితేలేక చేతులెత్తేశారు. దీన్ని కప్పిపుచ్చుకోడానికి 86 బ్యాగుల స్థానంలో ముందుగా 26 బ్యాగులు తాకట్టు నుంచి విడిపించి కిరణ్, రాజారావుతో వెనక్కి పంపించారు. పోలీసులు అత్యంత చాకచక్యంగా ఖాతాదారుల బంగారాన్ని వెనక్కి తీసుకురాగలిగారు. ఈఆపరేషన్‌లో నలుగురు సీఐలు, ఆరుగురుఎస్ఐలు, ఒక డీఎస్పీ పాల్గొన్నారు. రికవరీ చేసిన బంగారాన్ని కోర్టు ద్వారా బ్యాంకుకు అప్పగించనున్నట్టు ఎస్పీ తెలిపారు.

# సలహాదారుల నియామాకాల రద్దు

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ సలహాదారుల నియామకాలను కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. గత ప్రభుత్వంలో నియమితులైన ప్రభుత్వ సలహాదారుల నియామకాలను రద్దు చేస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్వర్వులు జారీ చేశారు. బీఆర్ఎస్ హయాంలో సలహాదారులుగా నియమితులైన సోమేష్ కుమార్, రాజీవ్ శర్మ, సోమేష్ కుమార్, ఏకే ఖాన్, అనురాగ్ శర్మ, జీఆర్ రెడ్డి, ఆర్ శోభ నియామకాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

# సంగారెడ్డి నియోజకవర్గ అధికారుల నా ఇన్ స్ట్రక్షన్స్ ఫాలో కావాలి

- అధికారిక కార్యాక్రమాలకు నా భార్యను పిలవాలి
- మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి** సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ఏఐసిసి ప్రెసిడెంట్ ఖర్గే, ప్రియాంక గాంధి సిఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికలో మాట ఇచ్చిన్నట్లు మహిళలకు ఉచిత బస్ పథకం అమలు చేస్తున్నారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం అయన మీడియాతో మాట్లాడారు. సంగారెడ్డి నియోజకవర్గ అధికారుల నా ఇన్ స్ట్రక్షన్స్ ఫాలో అవ్వాలి. అధికారులు ఎవరు కూడా అశ్రద్ధ,నిర్లక్ష్యం వహించొద్దు. ఇక నుండి సంగారెడ్డి నియోజకవర్గం లో జరిగే ప్రతి ఆఫీసియల్ కార్యక్రమాలకు నా భార్య నిర్మల జగ్గారెడ్డి ని పిలవాలని అన్నారు.ఈ రోజు సోనియా గాంధీ గారి పుట్టిన రోజు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా సోనియా గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నా. సోనియా గాంధి పుట్టిన రోజు సందర్భంగా మహిళలకు ఈ రోజు గిఫ్ట్ ఇస్తున్నాము. ఎన్నికలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసిసి ప్రెసిడెంట్ ఖర్గే, ప్రియాంక గాంధీ మా సిఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చిన్నట్లు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం మొదలు పెడుతున్నారు. ఇక నుండి మహిళలు రాష్ట్రంలో ఎక్కడ బస్ లో ప్రయాణం చేసిన టికెట్ అవసరం లేదు ఫ్రీ గా వెళ్ళిరావొచ్చని అన్నారు.అలాగే ఆరోగ్య శ్రీ పథకం కింద 10లక్షలు అమలు చేయనున్నారు. మిగితా 6 గ్యారెంటీ లో అమలు చేయాల్సిన పథకాలు కూడా త్వరలోనే ఒక్కొకటిగా అమలు చేస్తారు. గతంలో నేను ఎమ్మెల్యే గా ఉన్న ప్రతిపక్షంలో ఉన్న. ఆ సమయంలో సంగారెడ్డి నియోజకవర్గం లో ఓడిపోయినా ఎమ్మెల్యే నే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు పిలుచుకొని మొదలు పెట్టేవారని అన్నారు. కానీ నేను హుందా గా వ్యవహారించాను ..ఏమి అనలేదు అప్పుడు. ఇప్పుడు కొన్ని పరిస్థితుల వాళ్ళ నేను ఓడిపోయినా.. కానీ ప్రభుత్వం కాంగ్రెస్ వచ్చింది.

నా తరుపున ఇక నుండి ప్రతి ప్రభుత్వ కార్యక్రమానికి నా భార్య నిర్మల అటెండ్ అవుతుంది. అధికారులు అందరు నిర్మల కి సమాచారం ఇవ్వాలి. ఆమె సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూడా. ఒక వర్కింగ్ ప్రెసిడెంట్ గా, సంగారెడ్ట్ నియోజకవర్గ మూడుసార్లు ఎమ్మెల్యే గా చేసిన వ్యక్తిగా చెప్తున్నాను. అధికారులు ఎవరు అశ్రద్ధ, నిర్లక్ష్యం చేయొద్దు. ఇద్దరు బ్లాక్ ప్రెసిడెంట్ లు, 4 మండల ప్రెసిడెంట్ లు,మా గెలిచినా ఓడినా ప్రతి ప్రజా ప్రతినిధులకు,ఎన్ఎస్యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా మైనారిటీ, ఎస్సి, ఎస్టీ, బీసి ఇతర అన్ని సెల్స్ కి సంబందించిన నాయకులకు సైతం ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని అయన అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు

**ఖమ్మం** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నేతలు కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. జై సోనియమ్మ జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లిగా సోనియా గాంధీనీ అభవర్ణించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు జావేద్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వేములవాడలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఈరోజు మహిళలకు తెలంగాణ వ్యాప్తంగా ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు వేములవాడ డిపో మేనేజర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని మహిళలందరికీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులో ఉచిత ప్రయాణం చేయవచ్చని, పది రోజులపాటు ఇలాంటి ఆధార్ కార్డు లేకుండానే ప్రయాణానికి అనుమతిస్తామని చెప్పారు. వేములవాడ రాజన్న దర్శనానికి వచ్చిన ప్రయాణికురాలు మాట్లాడుతూ, ఈరోజు నుండి తమకు ఉచిత ప్రయాణం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెబుతూ, మరోసారి కూడా కాంగ్రెస్ పార్టీకే మద్దతు తెలుద్దామని అన్నారు.

# తునిలో లోకేష్‌కు ఘన స్వాగతం

**తుని** తుని నియోజకవర్గంలో లోకేష్ కు ఘన స్వాగతం లభించింది.పెరుమాళ్లపురం వద్ద లోకేష్ కు తుని ఇన్ ఛార్జి యనమల దివ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలలు, డిజెలతో యువనేతనుటిడిపి-జనసేన కార్యకర్తలు స్వాగతించారు. సైకోపోవాలి ? సైకిల్ రావాలి అంటూ నినాదాలతో హోరెత్తించారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథిగా హాజరైన ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు అఫ్రోజ్**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు కొండాపూర్ డివిజన్ పరిధిలో గల సఫారీ నగర్ లోని న్యూ బ్లూమ్ హై స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు అఫ్రోజ్ ఆలం గారు విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత అనేక సోషలిస్టు, ప్రజాస్వామ్య దేశాల ఆవిర్భావం జరిగింది. వివిధ దేశాల లోపల బయటా కూడా మానవ హక్కుల హననం జరుగుతూనే ఉంది. శాస్త్ర, సాంకేతికరంగంలో అభివృద్ధి చెందిన ఈ ఆధునిక యుగంలోనూ నిరంకుశ పాలకులు, ప్రభుత్వాలు తమ ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారింది. ఈ విధమైన దురాగతాలను అరికట్టి మానవ హక్కుల సంరక్షణకు భారత స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ హన్స్ జీవరాజ్ మెహతాతో పాటు వివిధ దేశాల సైద్ధాంతిక భావజాలాలకు చెందిన మేధావులంతా కలిసి ఒక ప్రకటనను రూపొందించారు. ఈ ప్రకటనను ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబరు 10న ఆమోదించి ప్రతి సంవత్సరం డిసెంబరు 10 నాడు ఒక అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని నిర్వహిస్తూ ఉన్నది. ఈ సంవత్సరం నినాదం అందరికి స్వేచ్ఛ,సమానత్వం మరియు న్యాయము ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ప్రకటన భారతదేశంతో సహా పలు దేశాల రాజ్యాంగాలకు స్ఫూర్తినిస్తుంది. సమాజంలో కొంతమంది ఇంకా జాతి, కులము, మతము మొదలగు జాడ్యాలను పట్టుకొని ప్రేలాడుతున్నారు. పరువు హత్యలు, జాతివివక్ష హత్యలు, స్త్రీల పై అత్యాచార ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. సమాజంలోని కొందరు ఉన్నత వర్గీయులు మిగతా వారికన్నా తాము ఎంతో అధికులమనే దురహంకారం, అభిజాత్యాలను కలిగి ఉండటం, ఆధిపత్య వాదాన్ని కలిగివుండి, బానిసత్వం, అస్పృశ్యత, జాతి, లింగ, మత, భాషాపరమైన అమానుషాలతో మానవ హక్కులు హరించుతూ ఉన్నారు. కొంతమంది సంఘ సంస్కర్తల కృషి ఫలితంగా ఈ మానవ హక్కులు ఉద్భవించాయి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్, అధ్యాపకులు,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విష్ణుప్రసాద్, శివరామకృష్ణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**సోనియా గాంధీ వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది**



మంథని( ప్రశ్న న్యూస్ ) రామగిరి మండల కేంద్రములోని ఐ ఎన్ టి యు సి శ్రీపాద భవన్ ఆఫీసులో ఆవరణలోఏఐసీసీ కార్యదర్శి ,తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరక ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు,తెలంగాణ ఇచ్చిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ గారి జన్మదినం సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న సి.ఎన్.సి టౌన్ అధ్యక్షులు కాటం సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూతెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఆత్మ బలిదానాలను ఆపేందుకు ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత,తెలంగాణ తల్లి సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు సోనియా గాంధీ గారికి అవకాశం వచ్చిన కూడా అవకాశాన్ని తృణప్రాయంగా వదిలిపెట్టిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ. వారు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, మంథని నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పబ్బది రాధ రెడ్డి, పన్నూరు2 ఎంపీటీసీ కొప్పుల గణపతి,నాగేపల్లి ఎంపీటీసీ తీగల స్వప్న-సమ్మయ్య, మాజీ ఎంపీపీ కొరుకొప్పుల నీరజ,మాజీ జెడ్పీటీసీ మైదం భారతి - వరప్రసాద్, ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు కొలిపాక సారయ్య,ఉడత శంకర్, బండ కిరణ్ రెడ్డి, సి ఎన్ సి టౌన్ మహిళా అధ్యక్షురాలు ఉమ, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజప్రతినిధులు,మరియు కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి నాయకులు,మండల మహిళా మహిళా కాంగ్రెస్ నాయకులు,అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు




మంథని( ప్రశ్న న్యూస్ ) 60 ఏండ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన మహా నాయకురాలు. గరీబోడి దైవం ఇందిరమ్మకు వారసురాలు.రాజీవ్ ఆలోచనలకు కార్యరూపమిచ్చిన ధైర్యశాలి ఆమె. మన ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథనిలో తెలంగాణ ఇచ్చిన మన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మంథని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామస్థాయి, నాయకులు నాయకురాలు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ చేయూత పథకాలను ప్రారంభించిన కలెక్టర్






శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రభుత్వ హాస్పిటల్ లో రెండు గ్యారంటీ లకు శ్రీకారం కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి.అనంతరం మహాలక్ష్మి, చేయూత కార్యక్రమలను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ భారతి హోలికేరి మాట్లాడుతూ,ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకున్న పథకాల్లో కేవలం రెండు రోజుల్లో రెండు గ్యారంటీ లను అమలు చేస్తుందన్నారు. ఆరోగ్యం విషయంలో గతంలో ప్రతి కుటుంబనికి 5లక్షల పరిమితి ఉండేదని, ప్రస్తుతం దాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు.అన్ని రకాల వైద్యసేవలు,డయాలసిస్ కూడా అందుబాటులో ఉంటుందన్నారు, మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులో తెచ్చామని తెలిపారు. ప్రతి మహిళ తమ ఐడి కార్డు ఇతర గుర్తింపు కార్డులు చూపించి జీరో టికెట్ తీసుకొని తెలంగాణ రాష్టంలో ఎక్కడైనా ప్రయాణం చేయొచ్చని తెలిపారు. ఇది కేవలం తెలంగాణ మహిళలకు మాత్రమే ఈ మహాలక్ష్మి వర్తిస్తుందన్నారు ,సిటీ ఆర్డినరీ, మెట్రో, పల్లె వెలుగు బస్సులలో ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పలువురు ఆస్పత్రి సిబ్బంది డాక్టర్లు అధికారులు, ఆర్టీసి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.

**60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యమైన రోజు.**






మంథని (ప్రశ్న న్యూస్ ) రాష్ట్రమిచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీకి జన్మదిన వేడుకలు ముత్తారం మండల, కాంగ్రెస్ పార్టీ మహిళామణుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది
ఈరోజు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఈరోజు 6 గ్యారంటీల అమలులో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళల చేత ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కటింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాదని నిరూపణ చేయడం జరిగింది కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల మహిళా సోదరీమణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ హై కోర్ట్ బార్ కౌన్సిల్ లో అడ్వకేట్ గా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**-పేద వారికి న్యాయం అందేలా నా వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తా**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) బీ ఎస్ సి, ఎమ్ ఎస్ సీ పూర్తి చేసిన తరువాత గత మూడు సంవత్సరాలుగా 2020 -2023 ఉస్మానియా యూనివర్సిటీ లో లాయర్ ఎల్ ఎల్ బీ విద్య అభ్యసించి గత అక్టోబర్ లో ఉత్తీర్ణురాలై ఈ రోజు తెలంగాణ హై కోర్ట్ బార్ కౌన్సిల్ లో ప్రమాణ స్వీకారం చేసిన బొబ్బ నవత రెడ్డి. ఈ సందర్భంగా బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ అడ్వకేట్ వృత్తిని గౌరవంగా బావిస్తూ పేద వారి కష్టాసుఖల్లో పాలుపంచుకుంటు వారికి సహాయ సహకారాలు అందిస్తానని, పేద వారికి న్యాయం అందేలా నా వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తానని, న్యాయవాది వృత్తికి రాజ్యా%శీ%గం ప్రకారం నడుచుకుంటానని, తెలుయచేస్తూ, అడ్వకేట్ గా ప్రమాణం చేయడం సంతోషంగా ఉందని అన్నారు.

## అరెకపూడి గాంధీ అనే నేను...

**- తెలంగాణ శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**

**- నాకు హ్యాట్రిక్ విజయాన్ని అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరింత బాధ్యతతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.నాకు హ్యాట్రిక్ విజయాన్ని అందించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఏంతగానో రుణపడి ఉంటాను,నియోజకవర్గ ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా గవర్నమెంట్ ఆసుపత్రిలో రోగులకు సీనియర్ నాయకులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ విచ్చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,తెలంగాణ ఇచ్చిన తల్లిగా ప్రజలు ఆదరించి ఈరోజు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం ఈరోజే ప్రారంభించడం పట్ల నాకు సంతోషంగా ఉందని అన్నారు. చేయూత పథకం రాజీవ్ ఆరోగ్యశ్రీ, వైద్య సహాయం 10, లక్షల రూపాయలు పథకాన్ని ప్రారంభించుకోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని జగదీశ్వర్ గౌడ్ అన్నారు, వైద్యరంగంలో చాలా మార్పులు తీసుకువచ్చి రోగులకు అందుబాటులో వైద్యం అందించే విధంగా కాంగ్రెస్ పార్టీ చాలా కార్యక్రమాలు చేయబోతుందని అన్నారు, సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టిన వెంకట్ రెడ్డి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, జంగం గౌడ్,లంబు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు శాంసంన్ రాజు.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తమ అభిమాన నేతల కోసం అభిమానులు ఎంతటి త్యాగానికైనా సిద్ధమవుతారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పాలేరులో పోటీ చేయడం లేదు అంటూ వైయస్సార్ టిడిపి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల స్పష్టం చేసిన విషయం అందరికీ తెలిసిందే కాగా,తమ అభిమాన నేత గెలవాలని కోరుతూ పూజలు వ్రతాలు, హెూమాలు యాగాలు ఇలా ఎన్నో చేయడం చూసుంటాం. కానీ ఖమ్మం జిల్లాలో పేరుగాంచిన నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలవాలని ఆయన అభిమాని ఏకంగా 41 రోజుల ఉపవాస ప్రార్థన చేపట్టారు. తనతో పాటు తన సతీమణి పద్మ కూడా ఈ సృష్టికర్తకు ఉపవాసం ఉండి ప్రార్థన చేసిన సంగతి ఆలస్యంగా వెలుగు చూసింది.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల్లో గెలవాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శాంసంన్ రాజు కుటుంబం ఉపవాస దీక్షను పూనుకొని,ఆయన గెలుపు తర్వాత విరమించుకున్నారు. ఎన్నికల్లో గెలిచిన ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడమే కాకా ఏకంగా రెవెన్యూ , హౌసింగ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి చూసిన ఆ అభిమానులు తబ్బిబ్బిపోయారు,వారి ఆనందానికి అవధులే లేవు. తన తమ అభిమాన నేత మంత్రి పదవి దక్కించుకోవడంతో నేరుగా తన ఇంటికి వెళ్లిన శాంసంన్ రాజు, సతీమణి పద్మా శాంసంన్ రాజు శుభాకాంక్షలు తెలిపి పూలగుచ్చాలిచ్చి, చాలువాతో సత్కారం చేసి స్వీట్లు పంచి సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ పిడమర్తి రవి, మురళి, మహేష్,బాల్ రాజ్, వరప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ సెక్రటరీ అజయ్ కుమార్, రాహుల్, నర్సింగ్,నిషాంత్, యశ్వంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణ చేసిన లాస్య నందిత.



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) లాస్యనందిత అనే నేను...సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన జి. లాస్యనందిత ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బర్ ఉద్దీన్ సమక్షంలో ఎమ్మెల్యే ప్రమాణాస్వీకారం చేశారు. అసెంబ్లీ వేదికగా లాస్యనందిత ప్రమాణ స్వీకారం చేసే సమయంలో తన తండ్రి సాయన్నను గుర్తు చేసుకున్నారు.ఆంగ్లంలో ప్రమాణం చేసిన అనంతరం ఆమెను ప్రొటెం స్పీకర్ అక్బర్ఉద్దీన్ అభినందించారు.ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారానికి ముందే బీఆర్ఎస్ఎల్పీ మీటింగ్ లో పాల్గొన్నారు. తెలంగాణ భవన్ లో జరిగిన ఎల్పీ మీటింగ్ లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన పలువురు ఎమ్మెల్యేలతో పాల్గొన్నారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరు కలిసి గన్ పార్కుకు చేరుకొని అమరవీరులకు ఘననివాళి అర్పించారు.అక్కడి నుంచి అసెంబ్లీ కి చేరుకున్నారు.

## విద్యా బోధనలో వినూత్న విధానం




కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు,వారి ప్రతిభకు పదునుపెట్టెందుకు నూతన విద్యా బోధన విధానాన్ని అమలు చేస్తున్నట్లు మాస్టర్ మైండ్స్ పాఠశాల ప్రిన్సిపల్ సునీత తెలిపారు.ఓల్డ్ బోయిన్‌పల్లిలోని మాస్టర్ మైండ్స్ పాఠశాలలో చిన్నారులకు వారి తల్లితండ్రుల సమక్షంలో విద్యా బోధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.చిన్నారులు సులువుగా విద్యను అభ్యసించేందుకు వీలుగా లర్నింగ్ విత్ ఫన్ పేరుతో ఓ కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నారులకు సులువుగా అర్థమయ్యే రీతిలో బోధించడం మూలంగా చిన్ననాటి నుండి విద్య పట్ల మక్కువ పెరిగే అవకాశం ఉందన్నారు.చిన్నారులకు వినూత్న రీతిలో విద్యను బోధించడం మూలంగా ఆలోచన శక్తి,జ్ఞాపకశక్తి మెరుగవుతుందని వెల్లడించారు.

## మహాలక్ష్మి పథకం శనివారం రోజు ప్రారంభం

**- ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం**





మంథని (ప్రశ్న న్యూస్)కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం హామీ ఒకటి. నేటి నుంచి పథకం అమలులోకి వచ్చింది. మధ్నాహ్నం 1.30 గంటలకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించి. ఉచిత బస్ ప్రయాణంలో మహిళలు, ఆడ పిల్లలతో పాటు ట్రాన్స్ జెండర్లకు అవకాశం కల్పించారు. హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు ఏఐసీసీ కార్యదర్శి ,తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి పాలాభిషేకం చేశారు.ఇక నుంచి తెలంగాణ రాష్ట్ర పరిధిలో మహిళలు పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులో ఉచితంగా ప్రయాణించే అవకాశం దక్కనుంది. మంథని బస్టాండ్ ఆవరణలో మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకాన్ని మహిళ ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పోలీస్ శాఖ వారు, సిబ్బంది, జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి, ప్రజా ప్రతినిధులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ క్రికెట్ ఉమెన్స్ ఐపీఎల్ ఆక్షన్ నందు గుజరాత్ జైంట్స్ ధకించుకున్న త్రిషా పూజిత



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భద్రాద్రి వాసి త్రిష పూజిత జరిగిన అంతర్జాతీయ క్రికెట్ ఉమెన్స్ ఐపీఎల్ ఆక్షన్ నందు గుజరాత్ జైంట్స్ ధకించుకున్నది.త్రిషా పూజిత క్రికెట్ పై మక్కువ తో హైదరాబాద్ లో నీ శ్రీనివాస్.మరెడుపల్లి నందు బేసిక్స్ నేర్చుకొని రాజశేఖర్ సలాం బైష్ తిలక్వర్మ్ కోచ్ దగ్గర తర్ఫీదు పొందుచున్నది.ఇండియన్ కోచ్ఆర్ శ్రీదర్ అద్వర్యంలో బూస్ట్ ప్రోగ్రాం నందు శిక్షణ పొందుచున్నది. పలువురు త్రిషా పూజిత క్రికెట్ లో ఉన్నత స్థానం నకు అభివృద్ధి చెందాలి అని కోరుకుంటూ హర్షం వ్యక్తం చేశారు.

## అంబరాన్నంటిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



అంబర్ పేట (ప్రశ్న న్యూస్) బాగ్ అంబర్ పేట డివిజన్లో ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, 6 గ్యారంటీలలో మొదటి గ్యారంటీ మహాలక్ష్మి పథకం అమలులోకి వచ్చింది అని తెలిపారు.ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులకు, ఆశా వర్కర్లకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ రాజ్య సభ సభ్యులు వి. హనుమంతరావు ,ఖైరతాబాద్ జిల్లా



అధ్యక్షులు, అంబర్పేట్ నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ రోహన్ రెడ్డి , అంబర్పేట్ ఇంచార్జ్ లక్ష్మణ్ యాదవ్, టిపిసిసి సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి,రమేష్, పుల్లా నారాయణస్వామి, పులి జగన్, దిండి రాంబాబు గడ్డం లక్ష్మణ్, నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోతా రోహిత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తిబాబు, నగేష్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బ్లాక్ ప్రెసిడెంట్ కుంకుమ రాజేశ్వర్, డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ గౌడ్, కోటం అనిల్, రావుల సుధాకర్ , గౌస్ బాయ్, సి. సుధాకర్ ,కిషోర్ ,జాంగిర్ భాయ్ ,అఫ్జల్ ఖాన్, వీరయ్య నాయక్ ,ఎన్ ఎస్ యు. ఐ .సిటీ వైస్ ప్రెసిడె మణికాంత్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ కే .మహేందర్, రాజ్ కిరణ్, మహిళా కాంగ్రెస్ నాయకులు దేవి, ప్రసన్న, లక్ష్మి,వరలక్ష్మి, అంబర్పేట్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ లీడర్లు యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ ఎస్ ఎస్సీ సెల్ బీసీ సెల్ మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## లాలాపేట్ లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



తార్నాక (ప్రశ్న న్యూస్) తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేట చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతికర్ ప్రవీణ్ లాల్, దర్గా శ్రీధర్ రెడ్డి, రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా పుట్టినరోజు తెలంగాణాకు చీకటి రోజు

**బీజేపీ నాయకురాలు ఎం. రాజేశ్వరి**



తార్నాక(ప్రశ్న న్యూస్) ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ఎగిసిపడుతున్న సమయంలో 2009 డిసెంబర్ 9 రోజున సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా ఏర్పాటు ఆవశ్యకం అని భావించి కీలక ప్రకటన చేస్తే కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంధ్ర పెత్తందార్ల తెలంగాణా ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఒత్తిడి చేస్తే ప్రకటించిన తెలంగాణా ఏర్పాటు అంశాన్ని వెనక్కి తీసుకోడం వల్లనే తెలంగాణాలో 1200 మంది యువకులు, నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని అందుకే సోనియాగాంధీ పుట్టినరోజు తెలంగాణాకు చీకటి రోజని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు.కొంతమంది కాంగ్రెస్ ఎంపీలు తెలంగాణా ఏర్పాటును వ్యతిరేకంచినప్పటికీ బీజేపీ పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని ప్రకటించినప్పటికి సోనియా గాంధీ పట్టించుకోకుండా 1200 కుటుంబాలకు గర్భశోకం మిగిల్చిందన్నారు. అప్పటి బీజేపీ రాజ్యసభ సభ్యులు ప్రకాష్ జవడేకర్ ప్రయివేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడితే బిల్లుకు మద్దతు తెలియజేయకుండ తోసిపుచ్చిందని అన్నారు. అప్పుడు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా ప్రస్తుత ముఖ్యమంత్రి సోనియా గాంధీని దయ్యంతో పోల్చిన విషయాన్ని ఇప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తెరగాలని అన్నారు.2014లో తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ పార్టీ పోషించిన పెద్దన్న పాత్ర మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న .సరోజా పాల్గొన్నారు.


## ధర్పల్లిలో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు



ధర్పల్లి (ప్రశ్నన్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న ధర్పల్లి కాంగ్రెస్ నాయకులు. తెలంగాణ ఉద్యమం మొదలుపెట్టిన నుంచి అప్పుడు సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా డిసెంబర్ 9న తెలంగాణ ఇస్తామంటూ ప్రకటించడం జరిగింది అందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని అవమానాలు భరించిందో మీ అందరికీ తెలిసిందే తెలంగాణ పేరు మీద ఉద్యమం చేసి రాజకీయ పార్టీగా మార్చుకొని తెలంగాణ ప్రజల్ని అంథా పాతాలోనికి తొక్కిన కేసీఆర్ ప్రభుత్వానికి మంగళం పాడి తిరిగి కాంగ్రెస్ పార్టీ నీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మెజార్టీ సీట్లు సాధించి ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది డిసెంబర్ 9 సందర్భంగా సేవలు ప్రారంభించిన రేవంత్ రెడ్డి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించారు. సోనియమ్మ పుట్టినరోజును ధర్పల్లిలో ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారుల నియామకాలు రద్దు

**- ఉత్తర్వులు జారీ**




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఏర్పాటైన కాంగ్రెస్ సర్కారు.. గత ప్రభుత్వానికి సంబంధించిన అధికారులను మార్చేసే పనిలో నిమగ్నమైంది. ఇప్పటికే బీఆర్ఎస్ సర్కారు హయాంలో నిమామయకమైన కార్పొరేషన్ల ఛైర్మన్లు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న అధికారులు, లీడర్లు వారి వారి పోస్టులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ప్రభుత్వ సలహాదారుల నియామకాలను రేవంత్ రెడ్డి సర్కారు రద్దు చేసింది. ఈ మేరకు సలహాదారుల నియామకాలు రద్దు చేస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బీఆర్ఎస్ హయాంలో సోమేశ్కుమార్, చెన్నమనేని రమేష్, రాజీవ్ శర్మ, అనురాగ్ శర్మ, ఏకే ఖాన్, జీఆర్ రెడ్డి, ఆర్.శోభ ప్రభుత్వ సలహాదారులుగా నియామకం కాగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. అయితే వీరి స్థానంలో వేరే వారిని నియమించుంకుంటారా లేదా పూర్తిగా రద్దు చేసినట్టేనా అన్నది తెలియాల్సి ఉంది.అయితే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎస్లుగా సేవలందించిన అధికారులతో పాటు వివిధ హెూదాల్లో పని చేసిన ఐఏఎస్ల పనితీరు నచ్చిన అప్పటి సీఎం కేసీఆర్ వారిని ప్రభుత్వ సలహాదారులుగా నియమించుకున్నారు. కాగా వీరిపై గతంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. కేసీఆర్కు అనుగుణంగా పనిచేసే అధికారులందరినీ.. తీసుకొచ్చి ప్రభుత్వ సలహాదారులుగా నియమించుకున్నారంటూ పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఐదుగురి నియామకాలు రద్దు చేస్తూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది.

## తెలంగాణ ఎంపీ ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేయటం ఖాయం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మరికొన్ని నెలల్లో వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేయటం ఖామమని మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, తప్పుడు ప్రచారాలు చేసినా బీజేపీని తెలంగాణ ప్రజలు 8 స్థానాల్లో గెలిచారని తెలిపారు. బీజేపీకీ ఓట్లు, సీట్లు పెంచేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్తకు ఈటల ధన్యవాదాలు చెప్పారు. బీజేపీపై ప్రజల్లో నమ్మకం పెరిగిందన్నారు. అందుకు నిదర్శనమే ఈసారి సీట్లతో పాటు ఓటింగ్ శాతం కూడా పెరగటం అని పేర్కొన్నారు. అయితే గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేవలం 4 నాలుగు స్థానాల్లోనే గెలిచిన బీజేపీ ఈసారి వచ్చే ఎన్నికల్లో బీజేపీ క్లీన్ స్వీప్ చేస్తుందని ఈటల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్కు ప్రత్యామ్నాయం బీజేపీనే అని నిరూపించారన్నారు ఈటల. పీఎం నరేంద్ర మోదీ.. గత తొమ్మిదేళ్ల పాటు భద్రత, భరోసానే కాదు ప్రపంచవ్యాప్తంగా భారత దేశ గొప్పతనాన్ని చాటారని ఈటల రాజేందర్ కొనియాడారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్ఘడ్లలో బీజేపీ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈటల గుర్తు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 400 స్థానాలు గెలవడమే లక్ష్యంగా మోదీ పని చేస్తున్నారని వివరించారు. అయోధ్యలో అందరినీ ఒప్పించి రామాలయం కట్టిస్తున్న వ్యక్తి మోదీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మోదీకే ఓటేస్తామని ప్రజలు చెబుతున్నారన్నారు. కాగా.. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేస్తున్నవే అని ఈటల చెప్పుకొచ్చారు. పేదలకు సొంతింటి కళ నెరవేర్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఈటల రాజేందర్ వెల్లడించారు.

# రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం

## - ప్రభుత్వ నిర్ణయంపై మహిళల హర్షం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం శనివారం మధ్యాహ్నం నుంచి అందుబాటులోకి వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారుల సమక్షంలో 'మహాలక్ష్మి' పేరిట మహిళలకు ఉచిత బస్ సర్వీస్ అందించే పథకాన్ని ప్రారంభించారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలు వయసుతో సంబంధం లేకుండా పల్లెవెలుగు, ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా మంత్రులు సీతక్క, కొండా సురేఖ పచ్చ జెండా ఊపి ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ పథకానికి సంబంధించి జీరో ఛార్జీ పోస్టర్ ను సీఎం ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఆయా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు ఈ పథకాన్ని ప్రారంభించారు.



**- ఐడీ చూపిస్తే జీరో టికెట్**

'మహాలక్ష్మి' పథకం కింద మహిళలు తొలుత వారం రోజులు ఎలాంటి ఐడీ కార్డు లేకుండానే బస్సుల్లో ఉచిత ప్రయాణం సదుపాయాన్ని పొందవచ్చు. ఆ తర్వాత ఆధార్ వంటి ధ్రువపత్రం చూపించాల్సి ఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ప్రయాణ సమయంలో ధ్రువీకరణ కోసం గుర్తింపు కార్డులను కండక్టర్లకు చూపిస్తే, ఆ వెంటనే వారికి జీరో టికెట్ మంజూరు చేస్తారు. ఈ పథకం కింద ప్రయాణ పరిధి విషయంలో ఎలాంటి పరిమితులు లేవని సర్కారు స్పష్టం చేసింది. అంతర్రాష్ట్ర సర్వీసులకు తెలంగాణ పరిధిలో మాత్రమే ఉచిత ప్రయాణం వర్తిస్తుందని పేర్కొంది. కాగా, పథకం ప్రారంభం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మహిళా మంత్రులు, అధికారులు, ఇతర మహిళలతో కలిసి ఫ్రీ బస్ సర్వీసులో ప్రయాణించారు.

**- మహిళల హర్షం**

ఉచిత బస్సు ప్రయాణం 'మహాలక్ష్మి' పథకంపై మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఫ్రీ బస్ సర్వీస్ తమకు ఓ వరమని విద్యార్థినులు, సాధారణ ఉద్యోగినులు అంటున్నారు.

నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేలు జీతాలు వచ్చే వారికి దాదాపు రూ.2 వేలు ప్రయాణాలకే పోతుందని, అలాంటి సమయంలో ప్రభుత్వం ఈ పథకం కింద ఉచిత ప్రయాణం అమలు చేయడం సరైన నిర్ణయమని ప్రశంసిస్తున్నారు. నేడు చాలా వరకూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, విద్యార్థినుల కోలాహలం కనిపించింది.

పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ సర్వీసుల్లో రద్దీ పెరిగింది. అయితే, బస్సుల సంఖ్య తక్కువగా ఉండడంతో ప్రయాణానికి ఇబ్బంది కలిగే అవకాశం ఉందని, బస్సు సర్వీసులను పెంచి ఇబ్బందులు లేకుండా చూడాలని మహిళామణులు కోరుతున్నారు.

# అవినీతి అంతర్జాతీయ వ్యతిరేక దినం

**ఎమ్మిగనూరు** నేషనల్ యాంటీ కరప్షన్ అండ్ ఆపరేషన్ కమిటీ రాష్ట్ర అడ్మిన్ ప్రో ముల్లా ఇస్మాయిల్ గారు మాట్లాడుతూ ఈరోజు ప్రపంచవ్యాప్తంగా మానవాళి ఎదుర్కొంటున్న తీవ్ర మైన సమస్యల్లో అవినీతి ప్రధానమైనది. అవినీతి కనిపించని సమాజం లేదు. అవినీతి రహిత దేశం కరువు. నైతికత నలిగిపోతున్నది. నీతి నీరుగారి పోతు న్నది. పారదర్శకత పలుచబడుతున్నది. మానవీయత మంటగలుస్తున్నది. లంచగొండితనం రాజ్యమేలు తున్నది. ఆకలి కన్న తీవ్రమైన సమస్యగా అవినీతి నిల బడి ఉన్నది. లంచం ఇవ్వనిదే ఫైలు కదలనంటున్నది. అమ్యామ్యాల మేతతో అక్రమార్కులు పేట్రేగిపోతు న్నారు. అక్రమార్జనలే నవ్య నాగరికత అవుతున్నది. అధి కారం అవినీతికి రాచబాట అయ్యింది.కీచక రాజకీయ నాయకుల ఆదేశాలే అలిఖిత చట్టాలయ్యాయి. నీతిమం తుడు చేతకాని వాడుగా పరిగణించబడుతున్నాడు. అవినీతి, లంచగొండి తనం అనేవి సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలుగా అవతరించాయి. అవినీతి రహిత సమాజ స్థాపనకు పూనుకోవడం, మూలాలను అన్వేషిం చడం, అక్రమార్కులను శిక్షించడం, చట్టాలను రూపొం దించి కఠినంగా అమలుపరచడం లాంటి పలు అంశా లను చర్చించే ఐరాస వేదికగా "అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినాన్ని" ప్రతి యేటా 09 డిసెంబర్ 2005 నుంచి పాటించుట ఆనవాయితీగా మారింది. ఐరాస గణాంకాల ప్రకారం ప్రతియేటా ఒక ట్రిలి యన్ డాలర్లు అవినీతిపరుల జేబులకు చేరుతూ, 2.6 ట్రిలియన్ డాలర్లు అక్రమ మార్గంలో దోపిడీ చేయబడు తున్నాయి. ప్రపంచ జీడీపీలో ఐదు శాతం వరకు అవి నీతిపరుల చేతులు మారుతున్నది. మానవాళి సమగ్రా భివృద్ధికి ప్రధాన అవరోధంగా నిలుస్తున్న అవినీతి అంతా నికి ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, బాధ్యత గల పౌరులు, ప్రయివేట్ సంస్థలు తమవంతు చేయూతను ఇవ్వాలి. అవినీతి పెరి గితే పేదరికం, అశాంతి, హింస, ఆర్థిక మందగమనం, నేర ప్రవృత్తి, ఆకలిచావులు, ఆర్థిక అసమానతలు రాజ్య మేలుతాయని చరిత్ర బోధిస్తున్నది. నేర చరితులే నవ నాయకులుగా అవతారమెత్తుతున్నారు.

అవినీతితో ప్రజా స్వామ్యం పరిహాసించబడడం, ప్రభుత్వాలు అస్థిరత్వం పాలు కావడం, దేశ ప్రగతి తిరోగమన దిశగా కదలడం జరుగుతాయి. చట్టాల లొసుగుల్ని గమనించడం, రంధ్రాన్వేషణ చేయడం, అధికారంతో రక్షణ పొందడం, పౌరుల అవసరాలను అలుసుగా తీసుకోవడం, ఆశ్రిత పక్షపాతం, బంధు ప్రీతి, లంచం తీసుకోవడం, భావ కాలుష్యం లాంటివి అవినీతి దురాచారాలుగానే పరిగ ణించబడతాయి. అవినీతి, అధికార దుర్వినియోగాలు వ్యక్తి స్వేచ్ఛ, ఆరోగ్యం, జీవన ప్రమాణాలు, మానవ హక్కులు, సామాజిక న్యాయం, ప్రభుత్వ పాలన, సమాజ భవిష్యత్తులకు విఘాతంగా మారుతున్నాయి.ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలువడానికి "కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ (సిపిఐ)" సూచిక ద్వారా నిర్ణయించి పోలుస్తారు. సిపిఐ 100 ఉన్న దేశాన్ని అవినీతిరహిత దేశంగా, జీరో ఉన్న దేశాన్ని అత్యంత అవినీతి కలిగిన దేశంగా వర్గీకరిస్తారు. 180 ప్రపంచ దేశాల సిపిఐ జాబి తాను చూస్తే ఇండియా 85వ స్థానంలో ఉంది. అవినీతి, లంచగొండితనం అధికంగా వ్యాపించిన భారతంలో నీతివంతమైన సమాజం మాయమైపోయింది. దేశ ప్రగతి నిరోధకంగా అవినీతి చెదలు నిలుస్తున్నది. దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, అవిద్య, వాతావరణ కాలుష్యం, పేదరికం లాంటి సమస్యలకు అవినీతి కారణం అవుతున్నది. పోలీసు, రెవెన్యూ శాఖల్లో అవినీతి అనకొండలు బుసకొడుతున్నాయి. ప్రభుత్వ పథకాలు బడుగులకు చేరేసరికి సన్నబడుతున్నాయి. అక్రమార్కు లను పట్టుకోవడం, లంచాల ఎరచూపి బయటపడడం సర్వసాధారణమైంది. అవినీతి వ్యతిరేక చట్టాలు మూలనపడి మూలుగుతున్నాయి. అధికారి నుంచి బంట్రోతు వరకు, వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రి వరకు అందరికీ అవినీతి మరకలు అంటుతూనే ఉన్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో పని కావాలంటే పైకం ముట్టాల్సిన పరిస్థితి! తూకంలో మోసాలు, నకిలీ సామాన్లు, పన్ను ఎగవేతలు, కల్తీ లీలలు, ఆన్‌లైన్ మోసాలు లాంటివి సామాజిక ఆరోగ్యానికి పట్టిన తెగు లుగా అవతరించాయి. నేర చరిత్రలే రాజకీయ నాయ కుల అర్హతలు అయ్యాయి.

భారత పార్లమెంటులో 50 శాతం వరకు ఎంపీలు నేర ఆరోపణలు కలిగి ఉండటం ఆందోళన కలిగించే అంశం. 40 మంది నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు నేరారోపణలు ఎదుర్కొంటు న్నట్లు తెలుస్తున్నది. దేశవ్యాప్తంగా ఎమ్మెల్యేలు 4,442 కేసులను ఎదుర్కొంటున్నారు. అవినీతికి వ్యతిరేకంగా ఏకమై ప్రజలు పోరుబాట పట్టాలి. నైతికత, పార దర్శకత, దేశభక్తి, చట్టాల పట్ల గౌరవం, జవాబుదారీ తనం, అంకితభావం పెరగాలి. నీతివంత మైన భారత నిర్మాణానికి అందరూ పూనుకోవాలి. అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనాలి. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీఖదీర్ భాష, జిల్లా జాయింట్ సెక్రెటరీ పరుశు రాం, అన్సర్ బై తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం వెంటిలేటర్‌పై ఉంది

## - ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం :** వైసీపీ ప్రభుత్వంపై ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వం వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మళ్లీ రామరాజ్యం వస్తుందని, కరువు వచ్చినా.. వరద వచ్చినా.. ప్రజలకు ఏం బాధ వచ్చినా ప్రభుత్వం ఉందన్న విషయం ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని విమర్శించారు.శ్రీకాకుళం జిల్లాకు చివరన ఓ పనికి మాలిన.. అవగాహన లేని మంత్రి ఉన్నాడని, కాలువల్లో పూడికలు తియ్యకపోవడం వలనే రైతాంగానికి ఈ దుస్థితి వచ్చిందని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తక్షణమే శ్రీకాకుళం జిల్లాను నందిగాం మండలంను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ సంవత్సరం పంట నష్టపరిహారాన్ని కూడా తామే చెల్లిస్తామని రైతులకు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. నందిగామ మండలంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటపొలాలను అచ్చెన్నాయుడు పరిశీలించారు.

# పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోంది

## - జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్



**విశాఖపట్నం :** పోలీసులను అడ్డుపెట్టుకుని జనసేన పార్టీపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన నాయకుల అరెస్టును ఖండిస్తూ శనివారం నాడు త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు నాదెండ్ల మనోహర్ వెళ్లారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ...ఎన్నికలకు 90రోజులే గడువుంది ఎవరి సత్తా ఏంటో అక్కడ తేల్చుకుందాం. టైకూన్ జంక్షన్ మూసివేయడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్థానిక యంత్రాంగానికి అర్థం కావడం లేదని చెప్పారు. ఆ జంక్షన్‌లో, వేసిన బారికేడ్లను తొలగించాలని పవన్ కళ్యాణ్ కూడా స్వయంగా చెప్పారని అన్నారు. క్రైస్తవుల భూములను అన్యాయంగా లాక్కొని, ఎంపీ నిర్మాణాలను చేస్తున్నారన్నారు. అక్రమంగా టీడీఆర్ 63 కోట్లు కొట్టేశారని చెప్పారు. అధికార పార్టీకి లొంగి పోయి పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. ఈ రోడ్డుని తక్షణమే తొలగించాలని జనసేన డిమాండ్ చేస్తోందని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ నిరుపేద వర్గాల్లో

# ఆత్మస్థైర్యం నింపింది

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## - జగిత్యాలలో రెండు గ్యారంటీల స్కీములు ప్రారంభం



**జగిత్యాల :** రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేదవర్గాల్లో ఆత్మస్థైర్యం నింపిందని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల పెంచే మరో పథకాన్ని జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో శనివారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఆర్టీసి రీజనల్ మేనేజర్ సూచరితతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం కింద బస్సులో ప్రయాణించే మహిళలకు జీరో టికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన



సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగం పెంచిన సంగతి తెలిసిందేననీ పేర్కొన్నారు. ఈ సందర్భంలో శనివారం రెండు పథకాలను అమల్లోకి తీసుకువచ్చిందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే వివిధ గుర్తింపు కార్డులను చూపించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అమలుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వం పూర్తిగావించిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలతో పాటు బాలికలు, ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తిస్తుందని వివరించారు. సమాజాన్ని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకమని చెబుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు పురస్కరించుకుని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో5లక్షల నుండి 10 లక్షల వరకు పెంచి అమలు చేస్తున్నామని జీవన్ రెడ్డి తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారని దీంతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందించమని ఇప్పుడు 10 లక్షలకు పెంచామని వివరించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యంతో ఆర్టీసీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. గత నాలుగేళ్ళ క్రితం నిలిచిపోయిన బస్సు రూట్లను బస్సులను నడిపించాలని ఆర్ ఎం కు సూచించారు. ఆర్టీసీ బస్సుల్లోనే భద్రతతో కూడిన రవాణా సౌకర్యం ఉంటుందన్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిట్ మెంట్ ఉన్న నాయకుడని ఇచ్చిన హామీలను నెరవేరుస్తాడన్నారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ మహిళలకు చేయుతనివ్వడానికే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రెండు రోజుల్లోనే రెండు పథకాలకు శ్రీకారం చుట్టడం పట్ల పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. స్టూడెంట్స్ కి సువర్ణకావశమని తెలిపారు.మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుంటుందని పేర్కొన్నారు. అనంతరం....మహాలక్ష్మి పథకం తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి గాను జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి డిపోల బస్సులను సుందరంగా తీర్చిదిద్ది, పట్టణంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టిసి కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత, డిపో మేనేజర్ సునీత,మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయలక్ష్మి, నాగభూషణం, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, సర్పంచులు తాటిపర్తి శోభారాణి, పొగళ్ల సంధ్యారాణి, ఎంపిపి మసర్థి రమేష్, ఎంపిటిసి విజయలక్ష్మి,మన్సూర్ అలీ, రఘువీరగౌడ్, డిఇ రాజేశ్వర్, డిపిఓ దేవరాజు జిల్లా అధికారులు నరేష్, రవీందర్, ఆర్టిఓ వంశిధర్,జగన్మోహన్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్ , శ్రీనివాస్, గాయత్రి, మధురిమ, మమత,నిహారిక మహిళలు పాల్గొన్నారు

# మహిళా సాధికారితకు ప్రభుత్వం కృషి

## - ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సూచరిత



**జగిత్యాల :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారితకు కృషి చేస్తుందని అందులో భాగమే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయణమని కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సూచరిత అన్నారు.జగిత్యాల లో శనివారం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఆర్ ఎం సూచరిత జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునితతో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా ఆర్ ఎం సూచరిత మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి డిపో మేనేజర్లు మహిళలు కావడం రాష్ట్రంలో మహిళా సాధికారితకు అడుగులు పడుతున్నాయనడం8కి నిదర్శనన్నారు.కరీంనగర్ రీజియన్ పరిధిలో11 డిపోలున్నాయని అందులో 810 బస్సులుండగా ప్రతిరోజు మూడున్నర లక్షల కిలోమీటర్లు నడుస్తూ 2.50 లక్షల మంది ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు చేరవేస్తూ ఆర్టీసీ ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని 3 డిపోల్లో 200 బస్సులు 75 వేల కిలోమీటర్లు బస్సులు తిరుగుతూ 55వేల మంది ప్రయాణికులను ప్రతిరోజు చేరవేస్తున్నాయని సూచరిత అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి ఆదరించాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆర్ ఎం తెలిపారు.

# విందు భోజనం తిని ఒకరి మృతి..

## - 10 మందికి అస్వస్థత

**అమరావతి :** సంతోషంగా వివాహ సంబరాలు చేసుకుంటున్న సమయంలో విషాదం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళ జిల్లా మందస మండలం నల్లబొడూరులో ఓ ఇంట వివాహం జరిగింది. ఈ సందర్భంగా శనివారం బంధువులకు, మిత్రులకు వివాహ విందు భోజనం ఏర్పాటు చేశారు. విందుకు వచ్చిన బంధువులు భోజనం చేసిన కొద్ది సేపటికే తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వీరిలో మహిళ మృతి చెందగా మరో 10 మంది అస్వస్థకు గురయ్యారు. వీరిని హరిపురం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. వండిన ఆహారం కలుషితం కావడం వల్లే అస్వస్థతకు గురయ్యారని వైద్యులు ప్రాథమికంగా అంచనా వేశారు.

# వికలాంగుల పాదయాత్రకు ఎమ్మార్పీఎస్ సంఘీభావం



**గోనెగండ్ల :** వికలాంగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆదోని నుండి కర్నూలు కలెక్టరేట్ వరకు 100 కి.మీ. పాదయాత్రను వికలాంగుల హక్కుల పోరాట సమితి (ఎఊఖూ) ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ పాదయాత్ర శనివారం మండల కేంద్రమైన గోనెగండ్లకు చేరుకోవడంతో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు గంజాహల్లి పసేద్దుల మహదేవ్ మాదిగ వికలాంగులకు ఘన స్వాగతం పలికారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పార్లపల్లి రామాంజనేయులు, బి.సి. నాగరాజు, సోమన్న లను పూలమాలలతో సత్కరించి అభినందించారు. సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మహాదేవ్ మాదిగ మాట్లాడుతూ ... వికలాంగుల ఆశాజ్యోతి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మహాజన సోషలిస్టు పార్టీ అధినేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం వలనే సభ్య సమాజంలో వికలాంగులకు ఆత్మగౌరవం దక్కిందని పేర్కొన్నారు. వికలాంగులకు 4 శాతం రిజర్వేషన్ తో పాటు, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడమే కాకుండా, 6 వేలు పెన్షన్ పెంచి, వారికి ఇంటి స్థలం తో పాటు పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికలాంగులు చేపడుతున్న న్యాయమైన పోరుయాత్రకు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలోని ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# రక్త మార్పిడి (బ్లడ్ ట్రాన్స్) అంటే ఏమిటి ?ఎందుకు ?

## - ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి

**సిద్దిపేట :** రక్త పంపిణీ లేదా బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ అంటే రక్తము లేదా రక్త ఉత్పత్తులను ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి ఇస్తారు. రక్త కణాలు లేదా రక్త ఉత్పత్తులు తీవ్రంగా నష్టపోయినప్పుడు బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ అవసరం అవుతుంది. తీవ్ర రక్తస్రావం జరిగితే అవసరమవుతుంది. శస్త్ర చికిత్సలు చేసే సమయంలో రక్తస్రావం జరుగుతుంది. రక్తహీనత కూడా ఏర్పడుతుంది. మీ కుటుంబ సభ్యులు లేదా బంధువుల నుంచి బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ జరిగే సమయంలో పరీక్షలు చేస్తారు. ఈ పరీక్షలను చాలా రోజుల ముందే నిర్వహిస్తారు. సేకరించిన రక్తాన్ని ప్రీజర్వ్ చేస్తారు. ఈ ప్రోటోకాల్ హాస్పిటల్ లోని రక్త నిధి కేంద్రంలో జరుగుతుంది.సురక్షితమైన బ్లడ్ ప్రొడక్ట్స్ మీ సొంత రక్తం నుంచి సేకరించడం ఒక పద్ధతి. ట్రాన్స్ ఫ్యూజన్ జరిగితే మాత్రం తక్కువ రిస్క్ తో గండం నుంచి బయటపడగలుగుతాము. కొన్ని శస్త్ర చికిత్సలకు మాత్రమే ఇటువంటి సౌలభ్యం ఉంది. మీరు గనక బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ నిరాకరిస్తే మాత్రం ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. మీ పిల్లల ఆరోగ్యము వైద్య సంరక్షణ ప్రమాణాల మీద ఆధారపడి ఉంటుందని లిల్లీ మేరి అన్నారు. మీ రక్తాన్ని మాత్రమే బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ లో వాడితే మాత్రం ఆటో లాగాస్ బ్లడ్ అని అంటారు. బ్లడ్ బ్యాంకులు మీ రక్తాన్ని సేకరించి నిల్వచేస్తాయి.

శాస్త్ర చికిత్స తర్వాత ఈ రక్తం అవసరం అవుతుందని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి పేర్కొన్నారు.బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ లో రకాలు ఉన్నాయి. రెడ్ బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజన్ ఒకరకము. ఇది ఎక్కువగా జరుగుతుంది. ఈ రక్త కణాలు ఎక్కువగా ఆక్సిజన్ ను సేకరిస్తాయి. ఈ కణాలు ఆక్సిజన్ ను ఊపిరితిత్తులకు, శరీరంలోని ఇతర అవయవాలకు ఆక్సిజన్ చేరవేస్తాయి. కార్బన్ డయాక్సైడ్ ను, ఇతర వ్యర్థ పదార్థాలను విసర్జించడానికి దోహద పడుతుంది. ఎర్ర రక్త కణాలు తగ్గితే మాత్రం ఎనీమియా ఏర్పడుతుంది. హిమోగ్లోబిన్ ఐరన్ అధికంగా ఉన్న ప్రోటీన్. ఈ ప్రోటీన్ వల్లే ఆక్సిజన్ ఊపిరితిత్తుల నుంచి సేకరిస్తుంది. హిమోగ్లోబిన్ తక్కువైతే ఎనీమియా ఏర్పడుతుందని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి తెలిపారు. ప్లేట్లెట్స్ క్లాటింగ్ ఫ్యాక్టరు ట్రాన్స్ ఫ్యూజన్: ప్లేట్ లెట్స్ క్లాటింగ్ ఫ్యాక్టర్ ట్రాన్స్ ఫ్యూజన్ వల్ల రక్తస్రావాన్ని నిరోధిస్తుంది. అంతర్గతంగా రక్తస్రావం జరిగితే ఇలా జరుగుతుంది కొన్ని అనారోగ్యాల వల్ల మీ శరీరము ప్లేట్లెట్లను తయారు చేసుకోలేక పోతుంది.

మీరు తరచుగా ట్రాన్స్ ఫ్యూజన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా క్రమంగా ట్రాన్స్ ఫ్యూజన్ జరిగితే రక్త ఉత్పత్తులు మన శరీరంలో ఉండి ఆరోగ్యంగా ఉండగలుగుతామని లిల్లీ మేరి తెలిపారు.ఉదాహరణకు మీరు గనక హిమోఫీలియా ఉంటే మాత్రం ప్రత్యేక క్లాటింగ్ ఫ్యాక్టర్స్ రీప్లేస్ చేయాలి. క్లాటింగ్ ఫ్యాక్టర్స్ లేనప్పుడు ఈ పద్ధతి ఉంది. హిమోఫీలియా అనేది చాలా అరుదైనది . రక్తస్రావ రుగ్మత ఇది. సాధారణంగా రక్తము క్లాట్ కానప్పుడు దీనిని ఎంచుకుంటారని సిద్దిపేట ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లిల్లీ మేరి పేర్కొన్నారు.

# బ్రాహ్మణ కార్తీక వన భోజన ఆహ్వానము

**కర్నూలు** కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బ్రాహ్మణ కార్తీక వన భోజనాలు డిసెంబర్ నెల 10 వ తేది ఆదివారం స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యము మన మద్య పరిచయ వేదికగా ఉపయోగపడుతుంది. బ్రాహ్మణ కులస్తుల ఐక్యత పెరుగుటకు దోహదపడుతుంది.

కావున నగరంలోని బ్రాహ్మణ బంధువులందరు స్మార్త, మధ్వ, వైష్ణవ శాఖ భేదాలకు అతీతముగా ఈ వనభోజనం లో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, బ్రాహ్మణ సంఘం సలహాదారులు హెచ్ కె మనోహర్ రావు గారు కార్యదర్శి హెచ్ కె రాజశేఖర రావు లు తెలిపారు. ఈ కార్తీక వన భోజనం కార్యక్రమం నకు స్మార్త, వైష్ణవ, మధ్వ శాఖ బేధాలు లేకుండా కుటుంబ సమేతము గా హాజరు అయి కార్యక్రమం జయప్రదము చేయవలెను అని వారు కోరినారు.

ఆ రోజు ఉదయం ధాత్రి పూజ, మహిళ లు పిల్లలకు ఆటల పోటీలు, శంకర వేద విద్యాలయం వేద విద్యార్థులచే చతుర్ వేద స్వస్తి ఆశీర్వచనము అనంతరం అందరికి విందు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.మా ధవప్రభు, కే.జీ.ప్రభాకర్ రావు, శివరాం ప్రసాద్, ఇస్కాల సురేష్ కుమార్, సుదర్శన రావు సుందర రామ శర్మ, మామిళ్ళపల్లి రాజేష్, ఉమేష్, సూర్యనారాయణ, దామోదర్, త్రినాథ్, విశ్వేశ్వర శర్మ దుర్గా ప్రసాద్ రవి చంద్ర శర్మ ఆలయ అర్చకులు ప్రసన్నస్వామి, సాయికుమార్, గురురాజా తదితరులు పాల్గొని ఈ వేదిక ద్వారా బ్రాహ్మణ ఐకమత్యం చాటాలి అని పిలుపు ను ఇచ్చారు

# సమస్యే లేదు వారందర్నీ పక్కన పెట్టేస్తా

తీసుకెళ్లారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గేటు కొట్టుకుపోయిందని నేతలు ఆరోపించారు. ఉదయమే సంఘటనాస్థలానికి వెళ్లి వారు చేసిన క్షేత్రస్థాయి పరిశీలనను చంద్రబాబుకు నేతలు వివరించారు.సీఎం జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కుతూ, పాలన గాలికొదిలేశారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మండిపడ్డారు. ప్రజాధనం దోచి దాచుకునే బిజీలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. ప్రాజెక్టులు కొత్తవి కట్టకపోగా, ఉన్న వాటి నిర్వహణనీ పట్టించుకోలేదని విమర్శించారు. ప్రాజెక్టు గేట్లకు గ్రీజు పెట్టేందుకు కూడా నిధులు ఇవ్వలేని దిక్కుమాలిన పాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్టు రెండో గేటు విరిగిపోయిందని లోకేష్ ఆరోపించారు. గతేడాది గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడో గేటు కొట్టుకుపోయిందని నీరు వృథాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ప్రాజెక్టుల నిర్వహణను జగన్ గాలికొదిలేశారని టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్ సోమరితనంతో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు ఊడి నీరు వృథాగా పోతోందని విమర్శించారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి బయటకు రాకుండా తమపై నిందలా అంటూ మండిపడ్డారు. టీఎంసీ - క్యూసెక్కుకు తేడా తెలియని వారికి నీటిపారుదల శాఖ కట్టబెట్టారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ తీరు మారకపోతే ప్రాజెక్టుల దగ్గర ఆందోళనలు చేపడతామని అచ్చెన్న హెచ్చరించారు. మరోవైపు, గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద విరిగిన రెండో గేటును టీడీపీ ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవి, స్వామి, టీడీపీ విజయకుమార్ తదితరులు పరిశీలించారు.

## తెలంగాణ అసెంబ్లీలో నూతన ఎమ్మెల్యేల ప్రమాణం

### 14కు వాయిదా

తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం అనంతరం సమావేశాలు వాయిదా వేశారు. ఈ నెల 14కు శాసనసభను వాయిదా వేస్తూ ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ నిర్ణయం తీసుకున్నారు. అంతకు ముందు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలు ప్రారంభిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రకటించారు.

### బీజేపీ ఎమ్మెల్యేలు గైర్హాజరు

ఈ సమావేశాలకు బీజేపీ ఎమ్మెల్యేలు గైర్హాజరయ్యారు. సీనియర్ ఎమ్మెల్యేలను కాదని, ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ను ఎంపిక చేయడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో అసెంబ్లీ సమావేశాలు బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ప్రొటెం స్పీకర్ సమక్షంలో బీజేపీ ఎమ్మెల్యేలు ప్రమాణం చేయరని, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెగ్యులర్ స్పీకర్ ఎన్నిక తర్వాతే బీజేపీ ఎమ్మెల్యేలు ప్రమాణం చేయనున్నారు. అంతకు ముందు ప్రొటెం స్పీకర్ గా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ తో గవర్నర్ తమిళిసై ప్రమాణం చేయించారు.

## హాస్పిటల్‌లో
# మాజీ సీఎం కేసీఆర్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స శుక్రవారం నిర్వహించారు. దాదాపు మూడు గంటలపాటు కేసీఆర్ కు నిర్వహించిన సర్జరీ సక్సెస్ అయిందని సోమాజిగూడలోని యశోద వైద్యులు శుక్రవారం రాత్రి తెలిపారు. కేసీఆర్ ప్రస్తుతం డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు. గాయం నుంచి కేసీఆర్ క్రమంగా కోలుకుంటున్నారని, త్వరలోనే తమ ముందుకు వస్తారని బీఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. కేసీఆర్ సర్జరీ సక్సెస్ అయిన తరువాత శనివారం వైద్యుల సూచనతో వారి పర్యవేక్షణలో కాసేపు నడిచారు. తుంటి ఎముక మార్పిడి అయిన కారణంగా కేసీఆర్ వాకర్ సాయంతో నడిచారు. వైద్యుల పర్యవేక్షణలో హాస్పిటల్ లో కేసీఆర్ వాకర్ సాయంతో నడుస్తున్న వీడియోలు విడుదల చేశారు. ఈ వీడియో, ఫొటోలను బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అవుతున్నాయి. కేసీఆర్ పరిస్థితి చూసి కొందరు ఆశ్చర్యపోతుండగా, తమ అధినేత కోలుకుంటున్నారని మరికొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని పూర్తిగా కోలుకోవడానికి 6 నుంచి 8 వారాల సమయం పడుతుందని డాక్టర్లు వెల్లడించారు

# మేము ఎల్లప్పుడూ ప్రజల పక్షమే

చెప్పాలని అన్నారు. రాష్ట్రంలో రైతాంగం అంతా ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తోందని తెలిపారు. 'రైతులు వడ్లు అమ్ముకోకండి. తాము అధికారంలోకి వచ్చాక కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. రూ.500 బోనస్ తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలి.' అని హరీష్ రావు డిమాండ్ చేశారు. అలాగే, మిగ్ జాం తుపాను కారణంగా కొన్నిచోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని కోరారు.మరోవైపు, బీఆర్ఎస్ శాసనసభా పక్ష నేతగా కేసీఆర్ ఎన్నికయ్యారు. శనివారం ఉదయం 9 గంటలకు తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సమక్షంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమై ఈ మేరకు తీర్మానం చేశారు. కాగా, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో 39 స్థానాల్లో విజయం సాధించి బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదాలో నిలిచిన సంగతి తెలిసిందే. కేసీఆర్ ఎన్నిక అనంతరం ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి హాజరై ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు గన్ పార్కు వద్ద అమర వీరుల స్థూపానికి నివాళులర్పించారు. శస్త్ర చికిత్స కారణంగా కేసీఆర్, ఆయనతో పాటు ఆస్పత్రిలో ఉన్నందున కేటీఆర్ నేటి అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాలేదు. ఈ మేరకు తమకు మరో రోజు సమయం ఇవ్వాలని శాసన సభ సెక్రటరీని కేటీఆర్ కోరారు. అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం అనంతరం ఈ నెల 14కు (గురువారం) వాయిదా పడింది. అటు బీఆర్ఎస్ నుంచి ఈసారి అసెంబ్లీకి పోటీ చేసిన ముగ్గురు ఎమ్మెల్సీలు విజయం సాధించారు. దీంతో వారు రెండిట్లో ఒక పదవికి రాజీనామా చేయాలి.అసెంబ్లీకి వచ్చే ముందు ముగ్గురు ఎమ్మెల్సీలు శాసన మండలికి వెళ్లి తమ రాజీనామాలను సమర్పించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి , కడియం శ్రీహరి, పాడి కౌశిక్ రెడ్డి రాజీనామాలకు శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆమోదించారు. ఆ తర్వాత వారు అసెంబ్లీకి వెళ్లారు.

# అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సమావేశం

**- అవినీతిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**- ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు**

**బద్వేలు** అవినీతిని అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు పిలుపునిచ్చారు అవినీతి అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా శనివారం బద్వేలు సుందరయ్య భవనం నందు ప్రజాసంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కే శ్రీనివాసులు మాట్లాడుతూ అవినీతి అభివృద్ధికి పెనుభూతం లాంటిది అవినీతి లేని దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని ప్రస్తుతం భారతదేశం లో అవినీతి పెరిగిపోతున్నది ప్రజలు అవినీతిలో కూరకు పోయారు అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నిజాయితీగా అంకితభావంతో కృషిచేసి దేశ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు పాలకులు ఓటర్లను అవినీతిపరులుగా తయారుచేసి దేశ అభివృద్ధి నిరుద్యోగులుగా తయారయ్యారు

లంచం లేకుండా పేద ప్రజలు పనులు చేయని కొందరు ప్రభుత్వ అధికారులు ప్రోత్సహిస్తున్న ప్రజాప్రతినిధులు ఎక్కువవుతున్నారు కనీసం ప్రాజెక్టు నిర్మాణంలో పేద ప్రజల ఉచిత నిత్యవసర వస్తువుల సరఫరాలో కూడా అవినీతి రాజ్యమేలుతుందని అవినీతి నిర్మూలనకు ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను చేసి అమలు చేయాలని అమలు చేసిన తర్వాత అవినీతికి పాల్పడాలంటే కఠినమైన శిక్షలు ఉండాలని అలా ప్రభుత్వాలు అమలు చేసిన తర్వాతనే ప్రజలను చేతనవంతులుగా చేసి అవినీతి లేని సమాజాన్ని స్థాపించాలని అవినీతి లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ నాయకులు ఆంజనేయులు, సురేంద్ర ,బాల గురయ్యా, సిఐటియు నాయకులు రాజగోపాల్ ,గంప సుబ్బరాయుడు, మహిళా సంఘం పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అనంతమ్మ, రత్తమ్మ ,పట్టణ నాయకులు కోటపాటి రమాదేవి, మోక్షమ్మ మస్తాన్ బి, ,కత్తి నాగమ్మ కత్తి రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులకు శాఖల కేటాయింపు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంత్రులకు శాఖలు కేటాయించారు. ఈనెల 7 సీఎంగా రేవంత్‌తో పాటు మరో 11 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయగా వారికి ఆ సమయంలో శాఖలు కేటాయించలేదు. శాఖలు కేటాయించకుండానే డిసెంబర్ 8న సీఎం రేవంత్ తొలి కేబినెట్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ మంత్రులకు శాఖల కేటాయింపుపై అధిష్టానంతో చర్చించారు. ఇవాళ తెలంగాణ శాసనసభ సమావేశాలు ప్రారంభం అవుతుండగా తాజాగా మంత్రులకు శాఖలు కేటాయించారు. కాగా, కీలకమైన హోంశాఖను ఎవరికి కేటాయించలేదు. మరో ఆరుగురికి మంత్రి వర్గంలో స్థానం కల్పించనుండగా వారికి ఏ శాఖలు కేటాయిస్తారని ఆసక్తిగా మారింది.

### మంత్రులకు కేటాయించిన శాఖలు..

1. రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హోం, మంత్రులకు కేటాయించని శాఖలు
2. మల్లు భట్టి విక్రమార్క – డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ, విద్యుత్ శాఖ
3. ఉత్తమ్ కుమార్ రెడ్డి – పౌరసరఫరాల శాఖ, నీటి పారుదల శాఖ
4. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి– ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ
5. శ్రీధర్ బాబు– ఐటీ, ఇండస్ట్రీస్, శాసనసభ వ్యవహారాలు
6. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి– రెవెన్యూ, హౌజింగ్, ఐ అంట్ పీఆర్ (సమాచార శాఖ)
7. కొండా సురేఖ– అటవీ, దేవాదాయశాఖ
8. సీతక్క– పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల
9. తుమ్మల నాగేశ్వరరావు– వ్యవసాయ, చేనేత
10. జూపల్లి– ఎక్సైజ్, టూరిజం
11. పొన్నం రవాణా, బీసీ సంక్షేమ శాఖ
12. దామోదర రాజనర్సింహ్మా– వైద్యారోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ

ఐటీ శాఖను ఎవరికి కేటాయిస్తారనే దానిపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ ఆశాఖను సమర్థవంతంగా నిర్వహించగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరికి కేటాయిస్తారనేది ఆసక్తిగా మారింది. ముందుగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎల్లారెడ్డి పేట ఎమ్మెల్యే మదన్ మోహన్ పేర్లు తెరపైకి రాగా చివరికి శ్రీధర్ బాబుకు ఐటీ మంత్రిగా అవకాశం దక్కింది. ఇక హోంమంత్రి పదవి సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలలో ఎవరో ఒకరికి కేటాయిస్తారనే ప్రచారం జరగ్గా ఆ శాఖను ఎవరికి కేటాయించకుండా సీఎం రేవంత్ వద్దే ఉంచుకున్నారు.

## అమరావతిలో రైతుల స్థలాలపై
# ప్రభుత్వం కీలక నిర్ణయం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల ప్లాట్ల విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యాత్మక ప్లాట్లు పొందిన వారికి సీఆర్డీఏ ప్రత్యామ్నాయ ప్లాట్లు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 15న ఈ – లాటరీ నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు. రైతుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఆరీఏ స్పష్టం చేస్తోంది. సీఆర్డీఏ కార్యాలయంలోనే ఈ లాటరీ విధానం లో ప్లాట్లు కేటాయించనున్నారు. రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన రైతుల్లో సమస్యాత్మక ప్లాట్లు పొందిన రైతులు సీఆర్డీఏ ముందు తమ అభ్యంతరాలు వ్యక్తం చేసారు. గత ప్రభుత్వ హాయంలో భూసమీకరణలో పొలాలిచ్చిన రైతుల్లో కొందరికి భూ సేకరణ (భూసమీకరణ విముఖత చూపిన వారికి భూముల్లో నివాస..వాణిజ్య ప్లాట్లు వచ్చాయి. ఆ తరువా ప్రభుత్వం మారడం..రాజధాని నిర్మాణం నిలిచిపోవటంతో భూ సేకరణ ప్రక్రియ ముందుకు సాగలేదు. దీంతో, తమకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని రైతులను సీఆర్డీఏను కోరారు.ఇలాంటివి 2,243 ప్లాట్లు ఉన్నట్లు సీఆర్డీఏ గుర్తించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్లాట్లు కలిగి ఉన్న 679 మంది రైతులకు సీఆర్డీఏ రెండు విడతలుగా నోటీసులు పంపింది. రైతులు అంగీకారం తెలిపితే భూసేకరణ భూముల్లో ఉన్న ప్లాట్లను రద్దు చేసి, ప్రత్యామ్నాయ ప్లాట్లను కేటాయిస్తామని వాటిలో పేర్కొంది. అయితే 44 మంది రైతులు మాత్రమే ప్రత్యామ్నాయ ప్లాట్లకు అంగీరారం తెలిపినట్లు తెలుస్తోంది. వారికి ఈ నెల 15న విజయవాడలోన సీఆర్డీఏ కార్యాలయంలో ఈ – లాటరీ విధానంలో ప్లాట్లు కేటాయించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక, రాజధాని కేసు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉంది. విశాఖ నుంచి పాలన ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వారంలో రెండు రోజులు సీఎంతో పాటుగా మంత్రులు విశాఖలోనే ఉంటూ పాలనా వ్యవహారాలను పర్యవేక్షించనున్నారు. ఈ నెలలోనే విశాఖ నుంచి పాలన ప్రారంభం అవుతుందని చెబుతున్నారు. ఇప్పటికే సీఎం క్యాంపు కార్యాలయంతో పాటుగా మంత్రుల కార్యాలయాలు సిద్దం చేసారు. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగనున్న వేళ విశాఖ నుంచి సీఎం పాలన..అమరావతి విషయంలో ప్రభుత్వ నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి.

# ప్రభుత్వ సలహాదారుల నియామకాల రద్దు ఉత్తర్వులు జారీ

**హైదరాబాద్ :** ప్రభుత్వ సలహాదారుల నియామకాల రద్దుకు సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సలహాదారుల నియామకాలు రద్దు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు.మాజీ ఐఏఎస్‌లు రాజీవ్ శర్మ, సోమేశ్ కుమార్, మాజీ ఐపీఎస్‌లు అనురాగ్ శర్మ, ఏకే ఖాన్, మాజీ ఐఈఎస్ జీఆర్ రెడ్డి, మాజీ ఐఎఫ్ఎస్ ఆరో శోభ, మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌ను గత ప్రభుత్వం సలహాదారులుగా నియమించింది. నేటి ఉత్తర్వులతో వీరి నియామకాలు రద్దు అయ్యాయి.

# రేవంత్ మార్క్ రాజకీయం
## - సీనియర్లకు చెక్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సీఎం రేవంత్ అన్ని నిర్ణయాల్లో తన మార్క్ చూపిస్తున్నారు. తాజాగా మంత్రులకు శాఖలు కేటాయించారు. సీనియర్లకు ప్రాధాన్యత ఉన్న శాఖలనే ఇచ్చారు. ఇదే సమయంలో మరో నాలుగు ప్రధాన శాఖలను మాత్రం తన వద్దే ఉంచుకున్నారు. కేబినెట్ లో ఇంకా ఆరు స్థానాలు భర్తీ చేయాల్సి ఉండటంతో రేవంత్ నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతోంది. అయితే, రేవంత్ సీనియర్లను కాదని తన వద్దే ఈ శాఖలను ఉంచుకోవటం పైన చర్చ మొదలైంది.

### - శాఖల కేటాయింపు

తెలంగాణలో మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయింది. సీనియర్లతో కేబినెట్ కూర్పు చేసినా..శాఖల కేటాయింపులో మాత్రం ఆసక్తికరంగా నిర్ణయాలు జరిగాయి. సీనియర్ మంత్రులకు ప్రాధాన్యత ఉన్న శాఖలనే అప్పగించారు. కానీ, పాలనలో కీలకమైన ఇతర శాఖల విషయంలో రేవంత్ నిర్ణయం ఆసక్తి కరంగా మారింది. కీలకమైన హోం శాఖ ముఖ్యమంత్రి రేవంత్ తన వద్దే ఉంచుకున్నారు. మంత్రివర్గంలో మరో ఆరు బెర్తులు ఖాళీ ఉన్నాయి. వీటిని వెంటనే భర్తీ చేయాలని రేవంత్ భావించినా..హైకమాండ్ మరి కొంత కాలం ఆగాలని సూచించినట్లు తెలుస్తోంది. దీంతో..ఇప్పుడు ఉన్న మంత్రులకు కేటాయించని శాఖలను త్వరలో కాబోయే మంత్రులకు ఇచ్చే ఆలోచనలో రేవంత్ ఉన్నారా..లేక వాటిని తానే స్వయంగా పర్యవేక్షించాలని భావిస్తున్నారా అనేది ఇప్పుడు చర్చ.

### - సీఎం వద్దే ఆ శాఖలు

కీలకమైన హోం, విద్యా, మున్సిపల్, ఎస్సీ సంక్షేమం వంటి శాఖలను ఎవరికీ కేటాయించలేదు. హోం శాఖ ఉత్తమ్, సీతక్క లో ఒకరికి ఇస్తారనే ప్రచారం సాగింది. గతంలో వైఎస్సార్ 2009లో మహిళా మంత్రిగా సబితకు హోం శాఖ కేటాయించారు. 2014 వరకు సబిత అదే పదవిలో కొనసాగారు. ఇప్పుడు రేవంత్ తిరిగి ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తారని భావించారు. కానీ హోం శాఖ తన వద్దే ఉంచుకున్నారు. అదే విధంగా మున్సిపల్ శాఖను ఎవరికీ కేటాయించలేదు. విద్యా శాఖ ఎస్సీ సంక్షేమ శాఖ విషయంలోనూ రేవంత్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. సీఎంగా ఉంటూ ఈ కీలక శాఖలను పర్యవేక్షించటం సాధ్యం కాదనే అభిప్రాయం ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ లో ఫలితాలను పరిగణలోకి తీసుకొని మున్సిపల్ – హోం శాఖలను సీఎం తన వద్దే ఉంచుకున్నారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

### - త్వరలో విస్తరణ

ఎస్సీ సంక్షేమం ఎస్సీ వర్గానికి చెందిన మంత్రికి కేటాయించాలి. కానీ, ఈ మంత్రివర్గంలో ఎస్సీలుగా ఉన్న భట్టికి ఫైనాన్స్, దామోదర రాజనర్సింహకు వైద్య శాఖ కేటాయించారు. అదే విధంగా మైనార్టీ సంక్షేమం అప్పగించేందుకు ప్రస్తుత కేబినెట్ లో ముస్లిం వర్గానికి ప్రాతినిధ్యం లేదు. దీని ద్వారా రేవంత్ ఖచ్చితంగా భవిష్యత్ మంత్రివర్గ విస్తరణ పైన పక్కా లెక్కతో ఉన్నారని స్పష్టం అవుతోంది. విస్తరణలో సీట్లు దక్కించుకొనే వారిని ఇప్పటికే ఖరారు చేయటంతో పాటుగా..వారి శాఖలను ఖరారు చేసిన తరువాత ప్రస్తుత మంత్రులకు శాఖలను కేటాయించినట్లు కనిపిస్తోంది. హైకమాండ్ అనుమతి లభించిన తరువాత కేబినెట్ విస్తరణ..శాఖల పైన రేవంత్ నిర్ణయం తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.

## ప్రారంభమైన జిల్లాస్థాయి చదరంగం పోటీలు

**నంద్యాల** ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శనివారం స్థానిక హనీఫ్ నగర్ లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బయ్య, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ విద్యా శ్రీ ,రాష్ట్ర చెస్ సంఘం జాయింట్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువులలో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందని అన్నారు.నిరంతర సాధన ద్వారా క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు.ఈ జిల్లాస్థాయి పోటీలలో చూపిన ప్రతిభ ఆధారంగా విజయవాడ, తిరుపతి లలో జరగనున్న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్లు ఎంపిక చేయడం జరుగుతుంది అని నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి తెలిపారు. పోటీలలో దాదాపు 150 మంది చదరంగం క్రీడాకారులు జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో వ్యక్తి మృతి

**నందికొట్కూర్** నందికొట్కూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడం జరిగిందని నందికొట్కూరు పోలీసులు తెలియజేశారు. శనివారం నాడు ఉదయం గుర్తుతెలియని మగ వ్యక్తి, వయస్సు సుమారు 60 నుండి 65 మధ్యలో, నిన్నటి దీనం అనగా 08-12-2023 సాయంత్రం 05 గంటల సమయం నుండి నందికొట్కూరు ఆర్టీసీ బస్ స్టాండ్ లో ఉంటూ, శనివారం 09-12-2023 ఉదయం 6 గంటలకు అనారోగ్య కారణాల చేత చనిపోయి ఉన్నాడు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో గోపూజ కార్యక్రమం



**చాగలమర్రి** నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో స్థానిక పాత శివాలయం శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో తొమ్మంద్రు నాగేంద్ర కుమార్ ధర్మపత్ని సుప్రజ ఆధ్వర్యములో కార్తీక ద్వాదశి సందర్భంగా పూజారి కైప వెంకట నరసింహ శాస్త్రి ఆధ్వర్యములో గో పూజ కార్యక్రమం నిర్వహించారు .అదే విధంగా గోమాతకు వడిబియ్యం సమర్పించారు.పూజారి కైప వెంకట నరసింహ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గోమాతకు పూజ చేస్తే ఎంతో శ్రేస్టోదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొమ్మంద్రు నాగేంద్ర కుమార్ ధర్మపత్ని సుప్రజ , శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన కార్తీక మాస ఉత్సవ కమిటీ నంబర్ చక్రపాణి గౌడ్ , అమరావతి సువర్ణ , సౌమ్య , కూరపాటి సునితా లక్ష్మి , సుంకు కవిత , మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



# ఆయన ప్రత్యేకమైన వ్యక్తి మీనాక్షిచౌదరి

అభిమానులతోపాటు నేను కూడా 'గుంటూరు కారం' సినిమాకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. అందరి ఎదురుచూపులకూ సరైన సమాధానం ఇచ్చే సినిమా 'గుంటూరుకారం' అని అందాలభామ మీనాక్షిచౌదరి అంటున్నది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'గుంటూరుకారం' సినిమా గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'సూపర్‌స్టార్‌తో సినిమా ఛాన్స్ రాగానే నా ఆనందానికి అవధులు లేవు. తొలిరోజు చాలా టెన్షన్ పడ్డాను. పైగా ఫస్ట్‌డే ఫస్ట్ షాట్ ఆయనతోనే చేశాను. నా భయాన్ని గమనించి, 'ఎందుకు టెన్షన్ పడుతున్నావు. కూల్‌గా ఉండు.. కావాలంటే కాసేపు టైమ్ తీస్కో.. ఏం కాదు..' అంటూ ధైర్యం చెప్పారు. స్నేహపూర్వకమైన ఆయన ప్రవర్తన నాలో భయాన్ని పోగొట్టేసింది. నిజంగా మహేశ్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఆయన ఫ్యామిలీపర్సన్. మంచి వ్యక్తి.. ప్రత్యేకమైన వ్యక్తి. ప్రతిఒక్కరినీ గౌరవిస్తారు. అందుకే ఆ స్థాయిలో ఉన్నారు' అంటూ పొగడ్తలతో ముంచెత్తింది మీనాక్షి చౌదరి. 'గుంటూరుకారం' సంక్రాంతికి విడుదల కానున్న విషయం తెలిసిందే.

## సమంతలో మార్పు దేనివల్ల వచ్చిదంటే



ఇటీవల ఖుషి సినిమాతో అలరించిన సమంత సినిమాలకు కొంత గ్యాప్ ఇచ్చారు. మయోసైటిస్ వ్యాధితో బాధపుడుతున్న ఆమె విదేశాల్లో చికిత్స తీసుకుని ప్రస్తుతం రిలాక్స్ మోడ్‌లో ఉన్నారు. కుదిరినప్పుడు ఆధ్యాత్మిక యాత్రలకు వెళ్తున్నారు. తాజాగా ఆమె చిన్న పిల్లల స్కూల్‌లో దర్శనమిచ్చింది. వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. ఈ విషయాన్ని ఆమె తన ఇనస్టాగ్రామ్‌లో పంచుకున్నారు. జూబ్లీహిల్స్‌లోనే ఓ ప్రీ స్కూల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్‌లో సామ్ పాల్గొన్నారు. దానికి సంబంధిత ఫొటోలను అభిమానులతో పంచుకున్నారు. ??ఒక పుస్తకం, ఒక పెన్ను, ఒక పిల్లాడు, ఒక టీచర్ మాత్రమే ఈ ప్రపంచాన్ని మార్చగలరు' అని పోస్ట్ చేసింది. ఆమె చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది.

# త్రిష, చిరంజీవిలపై పరువునష్టం దావా



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. త్రిషపై ఇటీవలే ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర దుమారం రేగాయి. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో తమిళ, టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలిచారు. ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయినప్పటికీ ఆయన మాత్రం క్షమాపణలు చెప్పేదే లేదని తేల్చి చెప్పారు. అయితే, పరిస్థితి తీవ్రత నేపథ్యంలో తాజాగా త్రిషపై చేసిన వ్యాఖ్యల విషయంలో ఆయన వెనక్కి తగ్గారు. ఈ మేరకు త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అయితే ఈ పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. ఈ వివాదం మగిసింది.. అంతా అయిపోయింది అనుకుంటున్న సమయంలో మరోసారి ఈ గొడవ కొత్త రూపం సంతరించుకుంది. త్రిషకు బహిరంగ క్షమాపణలు చెప్పిన మరుసటి రోజు మన్సూర్ ఆలీ ఖాన్ మీడియా ముందు మాట్లాడుతూ.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలకు పరువునష్టం కింద నోటీసులు పంపిస్తున్నానంటూ ప్రకటించిన విషయం తెలిసిందే. చెప్పినట్లుగానే.. త్రిషకు, ఖుష్బూ, చిరంజీవిలపై శుక్రవారం మద్రాస్ హైకోర్టులో పరువు నష్టం దావా వేశారు. తన లాయర్ ధనంజయన్ ద్వారా కోటి నష్టపరిహారం చెల్లించాలని పిటిషన్‌లో కోరారు. ఇక ఈ పిటిషన్‌లో వీడియో మొత్తం చూడకుండా తన పరువుకు భంగం కలిగించారని మన్సూర్ అలీఖాన్ పేర్కొన్నాడు. ఈ కేసు డిసెంబర్ 11న మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సతీష్ కుమార్ ధర్మాసనం ముందు విచారణకు రానుంది. రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తమిళ నటుడు మన్సూర్ అలీ ఖాన్ 'లియో' మూవీపై మాట్లాడుతూ.. లియో చిత్రంలో త్రిష నటిస్తున్నారని నాకు తెలిసింది. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్న అయితే త్రిషతో నేను చేసే సన్నివేశాలలో ఒక్క సన్నివేశం అయినా బెడ్‌రూమ్ సీన్ ఉంటుందని అనుకున్నా. నా మునుపటి సినిమాల లాగానే ఈ సినిమాలో కూడా త్రిషను బెడ్రూమ్ కి తీసుకెళ్లవచ్చని అనుకున్నాను. కానీ అలా జరగలేదు. నేను ఇంతకుముందు చాలా సినిమాల్లో చాలా రేప్ సీన్లు చేశాను. రేప్ సీన్లు నాకు కొత్త కాదు. కానీ కశ్మీర్‌లో షూటింగ్ జరుగుతున్నప్పుడు సెట్స్‌లో త్రిషను కనీసం నాకు చూపించలేదు. అంటూ మన్సూర్ కామెంట్స్ చేశారు. దీంతో ఈ వార్తలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో మన్సూర్ అలీ ఖాన్ వ్యాఖ్యలపై పలువురు సినీతారలు మండిపడుతున్నారు. మరోవైపు ఈ ఘటనపై త్రిష కూడా ఘాటుగా స్పందించింది. మన్సూర్ అలీ ఖాన్ నా గురించి నీచంగా, అసహ్యంగా మాట్లాడిన వీడియో నా దృష్టికి వచ్చింది. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది లైంగికంగా, అగౌరవంగా, స్త్రీ ద్వేషపూరితంగా, అసహ్యకరమైనదిగా అనిపిస్తోంది. అతనిలాంటి దయనీయ వ్యక్తితో ఇప్పటివరకు స్క్రీన్ స్పేస్‌ను ఎప్పుడూ పంచుకోనందుకు నేను అదృష్టవంతురాలిని. నా మిగిలిన కెరీర్ లో అలాగే నా సినిమాలో అతడు లేకుండా చూసుకుంటాను. మన్సూర్ అలీ ఖాన్ లాంటి వారి వల్ల మానవాళికి చెడ్డపేరు వస్తుంది. అంటూ త్రిష ట్విట్టర్‌లో రాసుకొచ్చింది.

## ఇది హాలీవుడ్‌నా... బాలీవుడ్‌నా?



విక్రమ్ వేద చిత్రం తర్వాత హృతిక్ రోషన్ నటిస్తున్న కొత్త సినిమా ఫైటర్. దీపికా పదుకుణే, అనీల్ కపూర్ ప్రధాన పాత్రలు పోషిస్తుండగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం జనవరి 25న రిపబ్లిక్ డే సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. వయాకామ్ 18 స్టూడియోస్ -మార్ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్త నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ లుక్ కు మంచి ఆదరణ లభించగా ఈ రోజు(శుక్రవారం) సినిమా ట్రైలర్ ను విడుదల చేశారు. మన దేశం నుంచి ఫస్ట్ టైం ఎవియేషన్ జానర్‌లో రూపొందుతున్న ఈఫైటర్ సినిమా టీజర్ ను చూస్తే హాలీవుడ్ టాప్ స్టార్ టామ్ క్రూజ్ నటించిన బ్లాక్ బస్టర్ సినిమా టాప్ గన్ తరహాలో రూపొందించి నట్లుగా తెలుస్తోంది. ఇందులోని యాక్షన్ సన్నివేశాలు, ఆ సినిమా రీతిలోనే హై టెక్నికల్ స్టాండర్డ్స్ తో చిత్రీకరించినట్టు తెలుస్తున్నది. మమ్మల్ని పట్టుకోవాలంటే? మీరు వేగంగా ఉండాలి అంటూ ఒకటి రెండు డైలాగ్స్, తో కట్ చేసిన ఈ టీజర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నది.

# ఆ సినిమా నటిగా నా ఆకలి తీర్చింది : రష్మిక



సినిమాలమీద సినిమాలు సైన్ చేసుకుంటూ, విజయాలపై విజయాలు సాధిస్తూ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది రష్మిక. ప్రస్తుతం ఆమె నటించిన 'యానిమల్' ఓ సంచలనం. అందులో రష్మిక నటన గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటున్నారు. ఇప్పటివరకూ గ్లామర్ డాల్‌గా మాత్రమే అలరించిన నేషనల్ క్రష్.. తొలిసారి అభినయతారగా కూడా అలరించిందంటూ విమర్శకులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇక రష్మిక నటిస్తున్న సినిమాల విషయానికొస్తే.. 'పుష్ప-2' షూటింగ్ ప్రస్తుతం జరుగుతున్నది. అందులో 'శ్రీవల్లి'గా మరోసారి మురిపించనున్నది రష్మిక. మరోవైపు గీతా ఆర్ట్స్ నిర్మిస్తున్న 'ది గర్ల్‌ఫ్రెండ్' ఉండనే ఉంది. త్వరలో మరో సినిమా ఎనౌన్స్‌మెంట్ కూడా రానుంది. ఈ విధంగా శరవేగంగా సినిమాలు చేసుకుంటూ ముందుకెళ్తున్నది రష్మిక. తాను చేయబోతున్న పాత్రలు, సినిమాల గురించి ఇటీవల రష్మిక మాట్లాడుతూ 'అవకాశాలు వస్తున్నాయి కదా అని ఏ సినిమా పడితే ఆ సినిమా చేయను. కథ నచ్చాలి. పాత్ర నచ్చాలి. పనిచేసే వ్యక్తులు నచ్చాలి. ఆ తర్వాతే రెమ్యునరేషన్. నా అదృష్టం బావుంది. మంచి సినిమాలు వస్తున్నాయి. ముఖ్యంగా 'యానిమల్' సినిమా ఇచ్చిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. నటిగా నా ఆకలి తీర్చిన సినిమా అది' అని చెప్పుకొచ్చింది రష్మిక.

# రజినీ 170 సినిమా టైటిల్ ఆయన పుట్టినరోజే లాంచ్?



జైలర్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే తలైవా 170తో రజినీ బిజీగా ఉన్నాడని తెలిసిందే. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్‌ను రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న లాంఛ్ చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యథార్థ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో రజనీ బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడే పోలీసు అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. ఈ మూవీలో గురు ఫేం రితికా సింగ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఈ చిత్రంలో రానా దగ్గుబాటి, ఫహద్ ఫాసిల్, మంజువారియర్, దుషారా విజయన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తలైవా 170 మూవీ 2024లో థియేటర్లలో సందడి చేయనుంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేళ్ సిల్వర్ స్క్రీన్‌పై తలైవాను ఎలా చూపించబోతున్నాడని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు సినీ జనాలు. రజినీకాంత్ మరోవైపు కూతురు ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో లాల్‌సలామ్‌లో కూడా నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది. ఈ మూవీ పొంగళ్ 2024 కానుకగా విడుదల కానుంది. రజినీకాంత్ దీంతోపాటు స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తలైవా 171 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఖైదీ, విక్రమ్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను ఇండస్ట్రీకి అందించిన లోకేశ్ కనగరాజ్-రజినీకాంత్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా ఎలా ఉండబోతుందోనని అంతా ఎక్జయిటింగ్‌గా చర్చించుకుంటున్నారు.

# రాష్ట్ర మహిళల కోసం మహాలక్ష్మి పథకం

- ఆర్టీసీ బస్సుల్లో(పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్) ఉచిత ప్రయాణ సౌకర్యం.
- సోనియా గాంధీ 67వ పుట్టినరోజు సందర్భంగా మహాలక్ష్మి పథకం పరిచయం.
- సిఎం రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ లో మహాలక్ష్మి పథకానికి పచ్చజెండా ఊపారు.
- ఆరు గ్యారెంటీల్లో రెండో గ్యారెంటీ మహాలక్ష్మి పథకం జెబిఎస్ లో ప్రారంభం.





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం.సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డి మొదటి సంతకం విద్యుత్తు ఫైల్ పై సంతకం చేశారు. మహిళా మరుగుజ్జుకు ఉద్యోగ నియామక పత్రం పై సంతకం చేసిన విషయం తెలిసిందే.కాగా మహిళలు మహారాణులు అంటూ మహాలక్ష్మి పథకం తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన సోనియా గాంధీ 67 పుట్టిన రోజున పురస్కరించుకొని మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తూ మంత్రి కొండ సురేఖకు ఆర్టీసీఎండి వీసీ సజ్జనార్ తో కలిసి టికెట్టు అందించారు.మహాలక్ష్మి పథకంను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేందుకు,జూబ్లీ బస్ స్టేషన్ లో డిసిపి చందన దీప్తి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని ఎదగాలని సూచించారు.మహిళలకు,నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు కోసం మంచి పథకాలు అమలు చేయడంతో సత్ఫలితాలు వస్తాయని ఆమె అన్నారు.అదిగాక ఇది శుభపరిణామం అంటూ సంతోషం వ్యక్తం చేశారు.ఒక మహిళగా ఇలాంటి పథకాలను స్వాగతిస్థాన్నారు.ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగాలని,ఇటువంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రము ప్రజల చిరకాల స్వప్నం,స్వరాష్ట్రము అన్నకలను నెరవేర్చిన సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన "6 గ్యారంటీ"లో రెండో గ్యారంటీ మహాలక్ష్మి పథకం అమలు చేయడం సంతోషంగా ఉందని కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొల్లి కిషన్ సంతోషం వ్యక్తం చేశారు.జూబ్లీ బస్ స్టేషన్ లో మహాలక్ష్మి పథకం ప్రారంభోత్సవంలో భాగంగా సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మహిళా ప్రయాణికులకు స్వీట్లు పంచి సంతోషంతో సంబరాలు చేసుకున్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం,నిలబెట్టు కోవడం,ఆయా మాటలకు కట్టుబడి ఉంటామని,కాంగ్రెస్ పార్టీ తత్వమని మరోసారి గుర్తు చేశారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుతో పాటు,ఓ నిరుద్యోగికి ఉద్యోగం ఉపాధి కల్పించి ఆయా ఫైళ్ళ పై సంతకం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు.వైద్య సేవల కోసం పది లక్షల ఇస్తామని,రెండో ఫైల్ పై సంతకం చేశశాం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే దొరల గడీలను బద్దలు కొట్టి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకున్నాం అని, ప్రగతి భవనం,ప్రజా భవనముగా మారిందని,సచివాలయంలో అధికారంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని ఈ సందర్భంగా బొల్లి కిషన్ వివరించారు.రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో అన్ని హామీలను నెరవేర్చి ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండి సుపరిపాలన అందించి ప్రజల మన్ననలు పొందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## గద్దర్ వెన్నెల..

మహాలక్ష్మి పథకంతో రాష్ట్ర మహిళలందరూ పొదుపు చేసుకుని



ఆర్థికంగా ఎదిగేందుకు ఉపయోగపడుతుందని గద్దర్ వెన్నెల పేర్కొన్నారు.రాష్ట్రంలో విద్యార్థులు,ఉద్యోగులు, గృహిణులు అందరూ స్వాగతిస్తున్నారు పలువురు మెచ్చుకుంటూ,సీఎం రేవంత్ రెడ్డిని ఆశీర్వదిస్తున్నారని, ప్రత్యక్షంగా జూబ్లీ బస్టాండ్ లో మహిళా మణులు మాట్లాడుకోవడం నేను విన్నానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.అదే కాక మహిళ సాధికారికలో డాక్టరేట్ చేస్తున్న సందర్భంలో పలుమార్లు ఇటువంటి అనుభవాలు తనకు ప్రత్యేక్షంగా ఎదురయ్యాయని గ్రామీన మహిళా మణులు ఒక ఊరు నుండి మరో ఊరికి ప్రయాణం చేసేటప్పుడు ఆర్థికంగా వారి పరిస్థితి దయనీయంగా ఉండేదని, మహాలక్ష్మి పథకం అందుబాటులోకి రావడంతో పేద నిరుపేద మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు,విద్యార్థులు అందరికీ మహాలక్ష్మి పథకం ఉపశమనం కలిగింస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పథకం ప్రారంభోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని గద్దర్ వెన్నెల ఆనందం వ్యక్తం చేశారు. పికెట్ డిపో మానేజర్ రవీందర్ నాయక్

## వివరణ..

పికెట్ డిపోలో 411 బస్సులు ఉండగా అందులో 11 పల్లె వెలుగు బస్సులు,వందకు పైచిలుకు ఎక్స్ప్రెస్ బస్సులు ఉన్నాయని డిపో మేనేజర్ రవీందర్ నాయక్ తెలిపారు. ఎక్స్ప్రెస్ పల్లె వెలుగు బస్సుల్లో మహిళలందరూ కూడా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యంకల్పించామన్నారు. రోజువారీగా జూబ్లీ బస్ స్టేషన్ నుండి 1428 బస్సులు ఆయా గమ్యస్థానాలకు చేరుస్తూ వేలాదిమంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకి చేరవేస్తున్నామని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీకి ఆదరణ పెరిగే అవకాశం ఉందని,ఇప్పటివరకు 60 శాతం పురుషులు 40 శాతం మహిళలు ప్రయాణిస్తున్న ఈ గణాంకాలు తారు మారవుతాయని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే అవకాశం వస్తుందని ఏనాడు ఊహించలేదని ఆర్టీసీ ఉద్యోగిని సరిత వివరించారు.

ఆర్టీసీఉద్యోగులకు,పోలీస్,సచివాల ఉద్యోగులకు,విద్యార్థిలోకానికి ఆర్టీసీ ప్రయాణంలో రాయితీ కల్పించిన ప్రభుత్వాలు, తాజాగా మహాలక్ష్మి పథకంతో ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని కల్పించింది. కర్ణాటకలో మహిళలకు ఇటువంటి సౌకర్యం కల్పించగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం శుభపరిణామం అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగాల్సిన అవసరం ఉంది. మహాలక్ష్మి పథకం ప్రారంభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు కొండా సురేఖ,సీతక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జ్ మాణిక్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.జూబ్లీ బస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి అమరేందర్ రెడ్డి,వెంకట్, శ్యాంసెన్ రాజు,సత్యనారాయణయాదవ్,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్‌తో టక్కర్ కొట్టిన కంటోన్మెంట్ బోర్డు

- కంటోన్మెంట్ పరిధిలో ఎన్‌ఓసి తప్పనిసరి సీఈవో మధుకర్ నాయక్ - బోర్డు నియమాలు పాటించాలి
- రేపు జరగరానిది ఏదన్నా జరిగితే దానికి బాధ్యులు ఎవరు.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఎలాంటి వ్యాపార లావాదేవీలు నిర్వహించాలన్న బోర్డు అనుమతి తప్పనిసరి.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ అధికారులు బార్లు,వైన్ షాపులకు అనుమతులు మంజూరు చేసిన విషయం విధితమే.ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్న కంటోన్మెంట్ 1924 ప్రకారం అనుమతులు పొందాలి,కానీ స్థానిక ప్రజల్లో చైతన్యం రావడం,తద్వారా 1924 చట్టాన్ని పార్లమెంట్ లో సవరిస్తూ 2006 చట్టాన్ని తెర మీదికి తీసుకొస్తూ సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న గృహ నిర్మాణ సముదాయలే కాకుండా,వ్యాపార సముదాయాలు ఇతర వాటికి ఎన్ఓసి తప్పనిసరి అంటూ రక్షణ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నేపథ్యంలో బోర్డు పరిధిలో ఇలాంటి నిర్మాణాలు చేపట్టిన ఆర్మీ అధికారులకు సంబంధించిన ఎస్ఈఎంఓ, డిఈఓ,ఎయిర్పోర్ట్ ఎన్ఓసి,రెవెన్యూ ఎన్ఓసి వీరి నుండి అనుమతులు ఉన్నప్పుడే గృహ నిర్మాణ లేదా,వ్యాపార సముదాయాల నిర్మాణాలకు అనుమతి ముఖ్యంగా దీపావళి పర్వ దినోత్సవం జరుపుకోవాలని టపాసులు ఎంత ముఖ్యమో వాటిని విక్రయించడానికి నిర్వాహకులు బోర్డు నుండి అనుమతులు తీసుకునే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఓ వైన్ షాప్ నిర్వాహకులు బోర్డు నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే బోర్డు పరిధిలోని ఆరో వార్డు సెంటర్ పాయింట్ చౌరస్తాలోరహదారికి ఆనుకుని ఉన్న 500 గజాల విస్తీర్ణస్థలంలో అనుమతులు లేకుండా కంటైనర్ తో తాత్కాలిక నిర్మాణాలు చేపట్టి మద్యాన్ని విక్రయిస్తున్నారు దీనికి తోడు 40 అడుగుల మేర విస్తీర్ణంలో ఉన్న ప్రధాన నాలా ప్రవహించడం, ట్రాన్స్ఫారం దాన్ని ఆనుకునే ఈ వైన్ షాపు రన్ చేయడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది.గతంలో 2014 లో గణేష్ అనే వ్యక్తి నిర్మాణంలో ఉన్న వంతెన దాటుతూ మద్యం మత్తులో నాలాలో పడి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన మద్యం దుకాణము యజమాని శివకుమార్ కు నోటీసులు జారీ చేశారు.

## కంటోన్మెంట్ వర్సెస్ ఎక్సైజ్ శాఖ..

సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఎటువంటి వ్యాపారం చేయాలన్న బోర్డు అనుమతి తప్పనిసరి అంటూ కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ వెల్లడించారు.అలాగే బోర్డు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఓపెన్ ప్లాట్ సర్వే నెంబర్ 111,బ్రిగేడర్ సయ్యద్ రోడ్,తోకట్ట విలేజ్, బోయిన్ పల్లిలో వ్యాపారం నిర్వహిస్తున్నారన్న సమాచారం అందుకొని 2006 చట్టం ప్రకారం సెక్షన్ 271(1) నోటీసులు జారీ చేసిన బోర్డు అధికారులు. ట్రేడ్ లైసెన్స్ సెక్షన్ 278,2006 చట్టం ప్రకారం పొందకపోవడం అనుమతి లేకుండా వ్యాపారం నిర్వహించడం పై నోటీసులు జారీ చేస్తూ వివరణ మూడు రోజుల్లో ఇవ్వాలని అధికారులు ఆ యాజమాన్యం కు సూచించారు.తెలంగాణ ఎక్సైజ్ శాఖ వాదన మరోలా ఉంది, కేవల%శీ% రెంటల్ అగ్రిమెంట్ ప్రామాణికంగా తీసుకుని మద్యం దుకాణంకు అనుమతులు విధానం మా వద్ద ఉందంటూ ఎక్సైజ్ అధికారులు బదులిచ్చారు. అవసరమైతే మరో ప్రాంతంకు బదిలీ చేసుకునే అవకాశం మద్యం నిర్వాహకులకు ఉందంటూ ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు.కంటోన్మెంట్ బోర్డు ఇచ్చిన నోటీసులకు, ఎక్సైజ్ శాఖకు ఎటువంటి సంబంధం లేదంటూ దాటవేశారు అధికారులు.


SECUNDERABAD CANTONMENT BOARD

SHOW CAUSE NOTICE

## 100 రోజుల్లో 6 గ్యారంటీలు అమలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజలకు పండుగ రోజని 2009, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని, తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపమే కనిపిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడి ప్రజల కోసమే కాంగ్రెస్ 6 గ్యారెంటీలను ఇచ్చిందని, వాటిలో రెండు హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు వివరించారు. మహిళలు నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చని స్పష్టం చేశారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని అన్నారు. అలాగే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సైతం కచ్చితంగా 100 రోజుల్లో అమలు చేసి తీరుతామని రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమాన్ని 100 శాతం తెలంగాణ ప్రజలకు అందించి ఓ సంక్షేమ రాజ్యంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

## 7.7శాతానికి చేరువగా జిడిపి

- ఇన్ఫినిట్ ఫోరమ్ సదస్సులో ప్రధాని
- అత్యంత ప్రజాదరణ నేతగా ఎదిగిన మోడీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబింబం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ÷నాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు. ఇక ఈ సదస్సునుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'గుజరాత్ ఇంటర్నేషనల్ ÷నాన్స్ టెక్ (జిఐఎఫ్‌టి) సిటీని కొత్త యుగం ప్రపంచ ఆర్థిక, సాంకేతిక సేవల ప్రపంచ నాడీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రీన్ క్రెడిట్స్ కోసం మార్కెట్ మెకానిజంను అభివృద్ధి చేయడంపై తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన నిపుణులను కోరారు. ఇదిలావుంటే ప్రధాని నరేంద్ర మోదీచరిష్మా మరో సారి ప్రపంచయవనికపై నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మోదీ మరోసారి తన పట్టు నిలుపుకున్నారు. యూఎస్ ఆధారిత కన్‌స్టలెన్సీ సంస్థ మార్నింగ్ కన్సల్ట్ డిసెంబర్ 7న విడుదల చేసిన డేటా ప్రకారం.. మోదీ 76 శాతం రేటింగ్ తో అగ్రస్థానంలో నిలిచారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ 66 శాతం ఆమోదం రేటింగ్‌తో జాబితాలో రెండో స్థానంలో ఉన్నారు.స్విస్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్ 58 శాతం ఆమోదం రేటింగ్‌తో మూడో స్థానంలో నిలిచారు. బ్రెజిల్ లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకి చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. అయితే జా ప్రెసిడెంట్ జో బిడెన్ 37 శాతం ఆమోదం రేటింగ్‌తో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు, చెక్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి పీటర్ ఫియాలా అతి తక్కువగా 16 శాతం రేటింగ్ పొందారు. బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునక్ 25 శాతం రేటింగ్ పొందారు. అయితే నిరాకరణల రేటింగ్ విషయానికొస్తే.. మోదీని 18 శాతం ప్రజలు వద్దనుకుంటున్నారు. వారం రోజుల పాటు ఆయా దేశాల్లో స్టడీ చేసి రిపోర్ట్ విడుదల చేశామని కన్‌స్టలెన్సీ అధికారులు తెలిపారు.మోదీ అంతర్జాతీయ రేటింగ్ లో అగ్రభాగాన నిలవడంపై బీజేపీ నేతలు ఆయన నాయకత్వాన్ని కొనియా డారు. మోదీ మ్యాజిక్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ సర్వే ప్రధాని పనితీరుకు నిదర్శనం అని చెబుతున్నారు.

## గోవింద్ పల్లి లో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం గోవింద్ పల్లి లో శ్రీ శ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు జాతర 11వ వార్షికోత్సవ జాతర నిర్వహిస్తున్నారు. గోవిందుపల్లి లో ప్రతి సంవత్సరం ఐదు రోజుల పండగను ఘనంగా జరుపుతున్నారు. యజ్ఞము స్వామివారి అభిషేకం, నవగ్రహ ప్రతిష్టాపన,అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. శనివారం నాడు చివరి రోజు స్వామివారి కల్యాణము, పల్లకి సేవ, ఊరేగింపు జరుపుకున్నారు. ఈ ఉత్సవాల లో అంగరంగ వైభవంగా జరిపే కార్యక్రమంలో గోవింద్ పల్లి గ్రామస్తులే కాకుండా మండలంలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తున్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్న గోవింద్ పల్లి భక్త జనులు

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588